



# నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 09, జూలై 2025 | 16 పేజీలు




# కుత్తుకలపై.. కత్తులు

## ఆగని అబార్షన్లు

## జిల్లాలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు

- అమ్మా.. నన్ను కరగదీయకే
- రక్తపు ముద్దగానే చిదిమేస్తున్న తల్లులు
- అమాయక తత్వమా.. అవగాహన లోపమా..!
- పేగులోనే తెగుతున్న పురిటి బంధం
- వైద్యులను హెచ్చరించిన కలెక్టర్..
- స్కానింగ్ సెంటర్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు ఆస్పత్రుల్లో దందా
- తేలికగా తీసుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ

**భువనగిరి, ప్రభాతవార్త:** అమ్మా.. నేను పురిటి గడ్డను చూడడానికి కళ్లు తెరవకముందే.. రక్తపు ముద్దగానే కరగదీయ్యకంటూ తల్లి గర్భంలోనే సోకిస్తూ కాల గర్భంలో కలిసిపోతున్న.. నా కన్నీటి వ్యధలను తుడ్చడానికిఇ సమాజంలో ఒక్కరి రాతి గుండె కరగకపోతున్నా యధార్ధ గాధ ఇది. గర్భంలో ఆడ జన్మకు ప్రాణం పోసుకుందని తెలిస్తే చాలు అంతలోనే అంతమొందిస్తున్నారు. ఇలా జిల్లాలో ఏటా భ్రూణహత్యలు పెరిగిపోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. అసలే అంతంత మాత్రంగా అక్షరాజ్యత ఉన్న జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం వెయ్యి మంది పురుషులకు గాను 974 మంది స్త్రీలు ఉన్నట్లు అధికారికలెక్కలు చెబుతున్నాయి.


2 లో..








2వ పేజీలో..


## కొండమడుగులో అక్రమాలపై

# కలెక్టర్ సీరియస్

### పంచాయతీ కార్యదర్శి అలివేలు సస్పెండ్

**భువనగిరి ,జులై 8 ప్రభాతవార్త :** బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీ లో పలు అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ అలివేలు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు.కొండమడుగు మండల పంచాయతీ అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మాజిద్ ను ఎందుకు సస్పెండ్



# వన మహోత్సవానికి.. మొక్కలు సిద్ధం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** అటవీ శాతం పెంచేందుకు, అధిక వర్షాపాతం నమోదు అయ్యేవిధంగా గత ప్రభుత్వము 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. నాటి నుంచి ప్రతి సంవత్సరము జూలై, ఆగస్టు మాసాల్లో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పచ్చదనం పెంచడంతోపాటు మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టి అటవీ శాతాన్ని పెంచేందుకుగాను ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. దశాబ్ద కాలంగా రాష్ట్రంలో ప్రతి సంవత్సరము హరితహారం లో భాగంగా వివిధ రకాల మొక్కలు నాటుతున్నారు. ప్రతి శాఖ నుండి కొన్ని మొక్కలు నాటే విధంగా లక్ష్యాలను కేటాయించారు. అందుకు అనుగుణంగా ఆయా శాఖల అధికారులు మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వము హరితహారం కార్యక్రమంగా పిలవగా కాంగ్రెస్ అధికారంలోకి


2 లో..


- కొనసాగుతున్న గుంతలు తీసే పనులు
- నర్సరీల్లో పంపిణీకి సిద్ధంగా మొక్కలు
- వర్షాలు కురవగానే నాటేందుకు చర్యలు
- వివిధ శాఖలకు లక్ష్యాలు కేటాయింపు
- జిల్లాలో 59.88 లక్షల మొక్కలు నాటే లక్ష్యం

## కుత్తుకలపై కత్తులు..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆడ పిల్ల అంటేనే సమాజంలో ఆదో రకమైన భావన ఉండటంతో స్త్రీల లింగ నిష్పత్తి తగ్గిపోవడానికి అసలు కారణంగా చెప్పవచ్చు. అబార్షన్లు, లింగ నిర్ధారణ చట్టం విరుద్ధమని తెలిసినా కొందరు వీటిని ప్రోత్స హిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా కొన్ని ప్రైవేటు హాస్పత్రిలో ఈ దందా యధేచ్ఛగా నడుస్తుంది. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంగా అబార్షన్లదందా యధేచ్ఛగా నడుస్తోంది. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలిస్తే చాలు.. ఆడ్డమైన సాకులు చూపి ఆదిలోనే అంతం చేస్తున్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు అక్రమ దందాలకు అడ్డాలుగా మారిపోయాయి. ఆడ పిల్లలు వద్దు అనుకునే వారికి అక్రమంగా ఆబార్షన్లు చేస్తూ వారి అమాయక తత్వాన్ని ఆసరాగా చేసుకుని వేలల్లో దండుకుంటున్నారు. ఆబార్షన్లు చేయడం చట్ట రిత్యా నేరం అని తెలిసినా కూడా పలు సాకులు చూపి నెలలు నిండని శిశువులను భూమి మీద పడకుండానే ప్రాణాలు గాలిలో కలిపేస్తున్నారు. ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యుడి నిర్వాకం సోమవారం జిల్లాలో కలకలం సృష్టించింది. భువనగిరి పట్టణ కేంద్రంలోని గాయత్రి అనే ప్రైవేటు ఆస్పత్రి నిర్వాహకులు డా॥శివకుమార్ ఒక గర్భిణీ స్త్రీ స్కానింగ్ చేయడంతో పాటు పిండ నిర్ధారణ చేసి కడుపులో ఉన్న శిశువు ఆడ శిశువు అని చెప్పడంతో ఆబార్షన్ వైపు మహిళా కుటుంబ సభ్యులు అడుగులు వేసేలా పరిస్థితి తలెత్తింది. ఇటీవలే నెలలు నిండని మరో ఓ మహిళ మరో ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లగా స్కానింగ్ చేసి, ఆడ పిల్ల పుడుతుందని చెప్పాడని, అంతేగాక ఆమెకు ఆబార్షన్ చేశారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. గతంలో ఇదే జిల్లా పరిధిలోని తుర్కపలనఇల మండలం మాదాపూర్‌తో పాటు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆబార్షన్ చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. జిల్లా కేంద్రంలో డయాగ్నస్టిక్ సెంటర్లు, ప్రైవేటు ఆస్పత్రులు నిర్వహించే కొంత మంది నిర్వాహకులు ఆబార్షన్లు దందాను గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తుండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి భువనగిరి కేంద్రంగా ఆబార్షన్లు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాధా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 288 ఆస్పత్రుల్లో సాధారణ వైద్య సేవలు పొందేందుకు అనుమతులు పొందినట్లు, మరో 16 ఆస్పత్రుల్లో ఆపరేషన్లు నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతులు ఉన్నట్లు సమాచారం.

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో పుట్టగొడుగుల్లా డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లు పుట్టుకొచ్చాయి. ఇవన్నీ ప్రస్తుతం రోగులను పీల్చి పిప్పి చేసే కేంద్రాలుగా మారాయి. తమ లాభాలతో పాటు దళారులకు, రిఫరల్ వైద్యులకు ఇవ్వాల్సిన కమీషన్లను కూడా రోగి నుంచి వసూళ్లు చేస్తున్నారు. దళారీ వ్యవస్థను పెంచి పోషిస్తూ రోగులకు అవసరం లేకపోయినా ఎంఆర్ఎస్ఐ, సిటి స్కాన్, ఈసిజీ లాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోగుల నుంచి వీరు వసూలు చేసే సొమ్ములో 50 శాతం కమీషన్లు దళారులకు, రిఫరల్ వైద్యులకు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదంతా ఒక ఎతత్తయితే ఈ కేంద్రాల్లో పరీక్షల నాణ్యతా ప్రమాణాలు కూడా అంతంత మాత్రమే ఉంటున్నాయని రోగులు వాపోతున్నారు. గుర్తింపు పొందిన సెంటర్లతో పాటు గుర్తింపు లేని సెంటర్లు కూడా వైద్య పరీక్షలు చేస్తున్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోతుండటంతో అనేక ఆరోపణలు గుప్పు మంటున్నాయి.

### యధేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు..

జిల్లాలో యధేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు పలు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి లింగ యధేచ్ఛగా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కఠిన నిబంధనలు రూపొందించినా లింగ నిర్ధారణ పరీక్షలు యధేచ్ఛగా జరుగుతున్నాయని, పరీక్షలు చేయించుకుంటున్న వారిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారని సమాచారం. ఈ పరీక్షలు చేసేందుకు ఆర్ఎంపీలు, పిఎంపిలు సహకారిస్తున్నారని, చేసిన అనంతరం అవసరమైతే అబార్షన్లు కూడా చేస్తున్నారని సమాచారం. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతల్లో పలు డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లలో ఈ తతంగం నిత్య కృత్యంగా మారింది.

### అడ్రస్ లేని నిర్వాహణ రికార్డులు..

గర్భ స్రావం చేసే నర్సింగ్ హోం.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ(ఎంటీపీ), 1971 చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అబార్షన్ చేసిన వారి వివరాలు పూర్తి సమాచారంతో రికార్డుల్లో నమోదు చేసి ఉండాలి. భర్త, భార్యల సంతకాలు ఉండాలి. ఎందుకు అబార్షన్ చేయాల్సి వస్తోందో, అందులో వివరించాలి. కానీ చాలా నర్సింగ్ హోములు ఇలాంటి రికార్డులను నిర్వహించడం లేదు. అలాగే గర్భస్రావం చేయాలంటే ఆధునాతన సదుపాయాలు, పరికరాలు, ఐసీయూ వంటివి ఉండాలి. ఐసీయు సదుపాయం లేకపోతే గర్భిణీకి ప్రాణాపాయం ఏర్పడినట్లు ఉరుకులు పరుగుల మీద మరో ఆస్పత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది.

### నామ మాత్రంగా తనిఖీలు..

భ్రూణ హత్యను రూపుమాపేందుకు పలు శాఖల సమన్వయంతో ప్రత్యేక కమీటీలు ఏర్పడి పని చేయాల్సి ఉంటుంది. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం వాటి పనితీరు నామమాత్రంగానే కనిపిస్తోంది. దీంతో తరచూ ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మహిలా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, రెవిన్యూ శాఖల అధికారులు జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో తరచూ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. కానీ క్షేత్ర స్థాయిలో ఎలాంటి పర్యవేక్షణ లేక పోవడంతో ప్రైవేటు ఆస్పత్రుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన స్కానింగ్ సెంటర్లపై కొరడా ఝులిపించి సీజ్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఏ ఒకన స్కానింగ్ సెంటర్‌పై అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికైనా నిండు ప్రాణాలను మాంసం ముద్దల రూపంలోనే కరగదీస్తున్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికైనా నిండు ప్రాణాలను మాంసం ముద్దల రూపంలోనే కరగదీస్తున్న నిర్వాహకులపై కొరడా జరిపించేందుకు సంబంధిత అధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

వచ్చిన తర్వాత వన మహోత్సవ కార్యక్రమంగా నామకరణ చేశారు. ప్రస్తుతము గ్రామాల్లో ఏర్పాటుచేసిన నర్సరీలలో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. వర్షాలు భారీగా కురవగానే పెద్ద ఎత్తున వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అంత సిద్ధమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 486 గ్రామాలలో 59.88 లక్షల మొక్కలు నాటనున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎంపిక చేసిన ప్రాంతాలలో గుంతలు తీస్తున్నారు. ఉపాధి కూలీలతో గుంతలు తీసే కార్యక్రమం కొనసాగుతుంది. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఎన్ని మొక్కలు నాటాలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ సూచనలు చేశారు. అందుకు అనుగుణంగా శాఖలకు మొక్కలు నాటే లక్ష్యాలను నిర్ణయించారు. మే మాసం నెలాఖరులో వాతావరణం చల్లబడింది. ఋతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. కానీ అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆశించిన వర్షాలు కురవకపోవడంతో జూన్ మాసంలో వన మహోత్సవ కార్యక్రమం ప్రారంభించడానికి వీలుపడలేదు. ప్రస్తుతము వర్షాలు కురుస్తుండడంతో ఇక వన మహోత్సవా నికి సిద్ధమవుతున్నారు. జూన్ మాసంలో జిల్లాలోని అన్ని మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదయింది. ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తుండడంతో వర్షపాతం అధిక శాతము నమోదు అయ్యే అవకాశం ఉండడంతో మొక్కలు నాటనున్నారు. గ్రామాల్లో జనాభాను బట్టి ఒక్కొక్క నర్సరీలో 8 వేల మొక్కలు, కొన్ని నర్సరీలలో 14 వేల మొక్కలను పెంచారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ప్రభుత్వ స్థలాలను కేటాయించుకుని మొక్కలు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వన మహోత్సవానికి సిద్ధం చేశారు. మొక్కలు నాటేందుకు గాను జిల్లావ్యాప్తంగా 1,55,543 గుంతలు ఉపాధి కూలీలతో తీయించారు. అత్యధికంగా నాగారం మండలంలో19,100 గుంతలు, అనంతగిరి మండలంలో 11,470 గుంతలు, గరిడేపల్లి మండలం 11,280 గుంతలు తీశారు. అతి తక్కువ గా హుజూర్నగర్ మండలంలో కేవలం 575 గుంతలు మాత్రమే తీశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో, కార్యాలయాలలో, రహదారులకు ఇరువైపులా, గ్రామపంచాయతీ కార్యాలయాలలో, పల్లె ప్రకృతి వనాల్లో, కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటనున్నారు. సుమారు 20 రకాల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు 59. 88 లక్షలు. పశు వైద్య శాఖకు 7500 మొక్కలు, మైనార్టీ వెల్ఫేర్ కు 7500, బీసీ వెల్ఫేర్ కు 4500, ట్రైబల్ వెల్ఫేర్ కు 10000 మొక్కలు నాటే లక్ష ్యంగా నిర్ణయించారు. సోషల్ వెల్ఫేర్ శాఖకు 7500, ఇండస్ట్రీస్ కు 60 వేలు, పోలీస్ శాఖకు 27,000 వేలు, హెల్త్ శాఖకు 22,000 వేలు, మున్సిపల్ శాఖకు 15. 53 లక్షలు, రెవెన్యూ శాఖకు లక్ష మొక్కలు కేటాయించారు. ఎక్సైజ్ శాఖకు 94000 వేలు, ఉద్యానవన శాఖకు 38,000 వేలు, వ్యవసాయ శాఖకు 3.83 లక్షలు, ఇరిగేషన్ శాఖకు 2.57 లక్షలు, విద్యాశాఖకు 45000 వేలు, ఆర్ అండ్ బి శాఖకు 50 వేలు, డి ఆర్ డి ఏ, ఎంపీడీవోకు 28. 87 లక్షలు, అటవీ శాఖకు 4. 32 లక్షలు మొక్కలు కేటాయించారు. నిర్ణయించిన లక్ష ్యం ప్రకారము మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించి సిద్ధంగా ఉంచారు. వన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నాటిన మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు మెటీరియల్ సిద్ధం చేశారు. మొక్కల సంరక్షణ చర్యలు కూడా చేపట్టేందుకు ఉపాధి హామీ సిబ్బందితోపాటు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## కొండమడుగులో అక్రమాలపై కలెక్టర్ సీరియస్

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయకూడదో తెలపాలంటూ కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు . కొండమడుగు సెక్రెటరీ పై సమగ్ర విచారణ జరపాలని డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీలలో ఇటువంటి వాటిపై విచారణ జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అధికారులు అక్రమాలకు పాల్పడితే బాధ్యులు ఎంత స్థాయిలో ఉన్న సహించే ప్రసక్తే లేదని కలెక్టర్ హెచ్చరించార

## యూరియా కోసం భారులు తీరిన రైతులు

*దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త*



యూరియా కోసం రైతులు తెల్లవారు జాము నుండే బారులు తీరారు. మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు యూరియా రావడంతో వేకువ జామునే బారులు తీరి మరోపక్క చెప్పులను క్యూలో పెట్టారు. ఎన్నడు లేని విధంగా మహిళా రైతులు యూరియా కోసం సొసైటిలో ముందు భారులు తీరి క్యూలో నిలబడ్డారు. దీనికి తోడు రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 444 యూరియా బస్తాలు వచ్చాయన్నారు. రైతులకు యూరియా బస్తా కావాలంటే ఆధార్ కార్డు నెంబర్‌తో ఇస్తున్నారన్నారు. రైతులకు యూరియాతో ఇబ్బంది కలుగకుండా అందుబాటులో వచ్చే విధంగా పాలకులు కృషి చేయాలన్నారు. రైతులు పాలడుగుల చంద్రమౌళి, బొంత రాజేందర్, రమేష్, కొలిపాక సాంబయ్య, సాంబరెడ్డి, నర్సయ్య, నల్లగొండ శ్రీనివాస్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, ఎలకంటి అమిన్‌బాబు, ఎలకంటి కుమారస్వామి, కొలిపాక రమేష్, కందకట్ల మదన్మోహన్, పద్మ, రమ, కొలిపాక నర్మద, రడం సరిత, కొప్పుల సునిత, రమాదేవి, పాలడుగుల స్వప్న, సౌడారపు స్వప్న, వనమ్మ, కొలిపాక వరలక్ష్మి, ఆడెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంచుకోవాలి

**-గురుకుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సత్యశారద**



*చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త*

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినిలకు స్ఫూర్తి అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలే ప్రధాన మెట్టు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడం ఎంతో మంచిదన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులు అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రాంతాలు పరిశీలించి మొక్కలు నాటారు. డీఆర్‌డీవో కౌసల్యాదేవి, డీఈవో జ్ఞానేశ్వర్, జిల్లా బ్యాంకు అధికారి రాజు, గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ పాల్గొన్నారు.

# విలువైన మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుచున్న దొంగల అరెస్టు

(05) మోటార్ సైకిల్లు స్వాధీనము

*నల్గొండ టౌన్ క్రైం / జులై 8, ప్రభాతవార్త:*

గత కొంత కాలం నుండి నల్లగొండ టౌన్, హాలియా, మిర్యాలగూడ, వాడపల్లి ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థున్ని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.5 లక్షల విలువైన (5) మోటార్ సైకిళ్ళు స్వాధీనము చేసుకొనైనది.కొండేటి సంతోష్ కుమార్ ట్/ౖ సైదులు, వయస్సు.19 సంవత్సరములు, కులము.శీది(మాధిగ), వృత్తి.కూలి ్ర/ౖ బొక్కముంతలపాడు గ్రామము, నిడమనూరు మండలము, నల్గొండ జిల్లా నేరస్థుడు కొండేటి సంతోష్ కుమార్ ట్/ౖ సైదులు, వయస్సు.19 సంవత్సరములు పధవ తరగతి వరకు చధువుకుని కూలి పనికి వెల్లుచూ త్రాగుడు మరియు ఇతర వ్యసనాలకు అలవాటు పడి అతనితో పాటు పనికి వచ్చిన ఒక మైనర్ బాలునితో స్నేహము చేసి ఇద్దరు కలిసి చెడు వ్యసనాలకు బానిస అయ్యి మోటార్ సైకిల్ ధోంగతనాలు చేయాలని నిర్ణయించుకుని వారిద్దరు కలిసి నల్లగొండ, హాలియా, మిర్యాలగూడ, వాడపల్లి ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడినారు. హాలియాలో దొంగతనము చేసిన ఒక మోటార్ సైకిల్ ను గుంటూరులో అమ్మి వచ్చిన డబ్బులను తమ జల్సాలకు ఖర్చు చేసినారు. గత నెల తేదీ 25062025 రోజున గుంటూరు జిల్లా మాచవరం మండలము పిన్నెల్లి గ్రామానికి చెందిన షేక్ మాబూబ్వలి తన యొక్క స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ను రైల్వే స్టేషన్ లో పార్క్ చేయగా ఎవరో గుర్తు తెలియని దొంగలు అతని మోటార్ సైకిల్ ను దొంగిలించగా అతడు నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ధరఖాస్తు చేయగా నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ శీబీవీ అయిన వై.సైదులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులో జిల్లా శీశి నేరస్తులను కనిపెట్టడానికి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయనైనది. మంగళవారం ఉదయము 6 గంటల



సమయములో పానగల్ బైపాస్ రోడ్డు, నల్లగొండ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్థుడు కొండేటి సంతోష్ కుమార్ మరియు ఒక మైనర్ బాలునితో కలిసి నల్లగొండ ॥ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో దొంగిలించిన మోటార్ సైకిల్ మీద వెళ్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో నల్గొండ ॥ టౌన్ పోలీసులు పట్టుబడి చేసి నేరస్తుడి వద్ద నుండి నుండి హాలియాలో దొంగిలించిన (02) మోటార్ సైకిళ్ళు, మిర్యాలగూడ కు చెందిన (01) మోటార్ సైకిల్, వాడపల్లి కి చెందిన(01) మోటార్ సైకిల్, నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో దొంగిలించిన (01) మోటార్ సైకిళ్ళను స్వాదీన పరచుకోవడం జరిగింది. ఇట్టి కేసును నల్గొండ దీశీశి, రీ.శివరాం రెడ్డి పర్యవేక్షణలో ్ౖౖ ॥ ్ౖౖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీ.రాఘవ రావు ఆద్వర్యంలో ఇట్టి నేరస్థున్ని పట్టుబడి చేసి మోటార్ సైకిళ్ళు రికవరీ చేసిన నల్గొండ ॥ టౌన్ యస్. ఐ త్రైదులు మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు, మరియు కానిస్టేబుల్ లావూరి బాలకోటి లను జిల్లా శీ.శి అభినందించనైనది.




## ఘనంగా వైఎస్ఆర్ 76 వ జయంతి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 8:*



హాలియా మున్సిపాలిటీలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలహాదారు పిల్ల ఆంజనేయులు, మాజి ఉప సర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్ల ఈదయ్య, నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, నకిరేకంటి సైదులు మాదిగ, సంద్ర వెంకటయ్య, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి శాంతి కళ్యాణం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 8*



అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామాలయంలో స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మాంద్ర కక్కిరేణి చిన్న తుమ్మల గూడెం శివార్లలో ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామాలయంలో శ్రీ ఉత్తరగిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామీ శాంతి కళ్యాణం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంత చార్యులు ,పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి శాంతి కళ్యాణం మంగళవారం భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహా మండపా రాధన, స్వామివారికి పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలు, సుదర్శన హోమం నిర్వహించారు.అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శాంతి కళ్యాణంఘనంగా జరిగినది. హైద్రాబాద్ సరూర్ నగర్ వాస్తవ్యులు గుంటోజు కృష్ణమాచార్యులు విమలమ్మ దంపతులు స్వామి వారి కళ్యాణం ప్రత్యేకంగా నిర్వహించారు.కార్యక్రమంలో సహాయ అర్చకులు మూసోజు నవీన్ శర్మ, కొత్తపేట నర్సింహ్మా చార్యులు, గట్టోజు విక్రమాదిత్య, వెంకట రమణ, శ్రీకాంత్ చారి, యాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**నిడమనూరు ప్రభాతవార్త జులై 8** మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మోడల్ స్కూల్ లో, కళాశాలలో పేటీఎంలో భాగంలో గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన భావన(465/470), వా ం ఎ.్ ం లీ శి ది స్ (439/470), లోకేష్



త్రిశిది 402/440), పల్లవిలీనిది (444/500) కాదినిదివ్య (405/500) విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళను సంబరాలలో భాగస్వామ్యం చేయాలి

*నిడమనూరు ప్రభాతవార్త జులై 8*



జులై 8 తెలంగాణ ప్రభుత్వము ప్రతిసాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తిలో ప్రతి మహిళను భాగస్వామ్యం చేయాలని ఏ పి ఎం లక్ష్మీ ్మనారాయణ అన్నారు. ఈనెల ఏడో తారీఖు నుండి 18 వ తారీకు వరకు ఇందిరా మహిళా శక్తి లో మంగళవారం మండల సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మహిళా శక్తి కార్యక్రమాలైనా స్టిచ్చింగ్, సోలార్ పవర్ ప్లాంట్లు, గో డౌన్స్ ఆర్టీసీ బస్సులు క్యాంటీన్లు మరియు వ్యాపారుల పైన అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎం రామలింగయ్య, శ్రీనిధి ఆర్ ఎం శ్రీలేఖ, సీసీ బాలు, యాదయ్య, వెంకటమ్మ గ్రామ సంఘం అధ్యక్షులు, వివో ఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి


*పెద్దవూర జులై 8 ప్రభాతవార్త*

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈఓ తరి రాము అన్నారు. మంగళవారం కస్తూర్బా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరి శీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శానిటేషన్, అకాడమీకి బ్లాక్ ను పరి శీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించా లన్నారు. తదుపరి భవిత సెంటర్ ను సందర్శించి విద్యార్థులతో ముచ్చ టించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జోత్స్న,, లక్ష్మి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రామనరసింహారెడ్డికి లయన్స్ క్లబ్ సభ్యుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ చాటర్ మెంబర్ కర్నాటి రామ నరసింహారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ జనగాం రవీందర్ గౌడ్ క్లబ్ సభ్యులతో కలిసి హాజరై రామ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామనరసింహారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో కర్నాటి ఉప్పల్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రేగులగడ్డ నరసింహగౌడ్, కొల్లోజు శ్రీకాంత్, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్, రంగ వెంకన్న, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి సతీష్, ఏర్పుల పరమేష్, అవినేని రమణయ్య, దంతూరి సైదులు గౌడ్ తదితరులు ఉన్నారు.

## చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం

**కట్టంగూర్, జూలై 8, ప్రభాతవార్త,** మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన బీసం మహేష్ ప్రత్యూష ల కుమారుడు అనారోగ్య సమస్యతో బాధపడుచుండగా బంజారాహిల్స్ రెయిన్బో హాస్పిటల్ లో జాయిన్ చేశారు.వైద్య కోసం ఆర్థికంగా



ఇబ్బంది పడుతున్న బీసం మహేష్ దంపతులు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలవగా వారు వెంటనే స్పందించి వైద్య ఖర్చులకు రూ. 3లక్షలు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా చెల్లించారు. ఈ సందర్భర్భంగా కోమటిరెడ్డి సంకీర్తురెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కట్టంగూర్.టౌన్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, ఈదులూరు మాజీ ఎంపీటీసీ చింత వెంకట్ నర్సయ్య, బీసం మహేష్ ప్రత్యూష పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలి



**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
విద్యార్థి దశ నుండే ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ఉండాలని తహసీల్దార్ వి. సరిత తెలిపారు. మంగళవారం వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు తెలియ చేయాల్సిన భాద్యత ఉందన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో భూసారం తగ్గుతుందన్నారు. దీంతో భవిష్యత్ లో పంటల సాగుకు భూములు అనుకూలంగా ఉండవన్నారు. కాబట్టి ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. వ్యవసాయ భూమి లేని పేదలు తమ ఇంటి ఆవరణలో కూరగాయలు సాగు చేయాలన్నారు. నేల సారం పెరగాలంటే మనకు అందుబాటులో ఉండే సహజ వనరులను ఉపయోగించుకోవాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యగా ఉండాలంటే ప్రతి రైతుప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో పలు వీదుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులను కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి ఉపేందర్రావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుత్తా కరుణ, దున్న రాజు, రైతులు పందిరి వెంకటరెడ్డి, బీరవల్లి సీతారామ్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాజకీయ లబ్ధి కోసమే మల్లయ్య డ్రామాలు.

**.కోదాడ, జూలై 8, ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ రాజకీయ లబ్ధి కోసమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉత్తం దంపతులపై అనవసర నిందారోపణలు చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ పాలనలో జరిగిన అవినీతి, మట్టి దంధ, గంజాయి లాంటివన్నీ ఎన్నికల్లో లబ్ధి కోసం తను చేసిన పని తనకు గుర్తొస్తుందన్నారు. గత ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ ప్రజలు మీ పాలన మీద మీ ప్రభుత్వం మీద వ్యక్తిగతంగా మీ మీద నమ్మకం లేకే ప్రజాస్వామ్య బద్దంగా ఓడించారని గుర్తు చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే, చూసి ఓర్వలేక రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, వాటిని కామ ఖండిస్తున్నామన్నారు. చౌకబారు ఆరోపణలు మానుకోకపోతే ప్రజలు ప్రజాస్వామ్య బద్దంగా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో తూమాటి నాగిరెడ్డి, కోసూరి నరేష్, షరీఫ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల పండుగ



**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఈకే పేట తండా లో మంగళవారం గిరిజనులు శీతల పండుగ ను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తండావాసులంతా ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీరాలని వేడుకున్నారు. తండావాసులంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బద్రు నాయక్, రవి, బీమా, మైసూర్, బోడియ, పుణ్య, వెంకన్న, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్నేని ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కోదాడ, జులై 8, ప్రభాతవార్త:**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైయస్సార్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్ బాబు, దేవమణి, రావెళ్ల కృష్ణారావు, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
నడిగూడెం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 9, 10 తేదీలలో రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంద ని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నడిగూడెం టౌన్ ఫీడర్ పరిధిలో 11 కెవి లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా రైతు దినోత్సవం



**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం సేవాలాల్ రైతు సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు లావురి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని ఆకాంక్షి ంచారు. రైతులు దేశానికి వెన్నుముక అన్నారు. రైతులు అహర్నిశలు శ్రమించి పంటలు పండించడం ద్వారానే ఆహార కొరత తీరుతుంది అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం రామలక్ష్మి ్మ, సీసీ సాంబయ్య, వి ఓ లు, వి బి కె లు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**మునగాల జూలై 8 ప్రభాతవార్త**
దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ జనహృదయనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ని పలువురు కొనియాడారు. పేదల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంలో ఆయన సాటి ఎవరు రారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల. జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరరావు, భీమ పంగు. శంకర్ , పసుపులేటి. గోపి, శెట్టి .గిరి, చింతకాయల .నాగరాజు, కిషోర్, రవి, నాగేశ్వరరావు, రషీద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి ఎప్పటికీ మరువని మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మండల సమన్వయ కమిటీ సభ్యులు దున్న శ్రీనివాస్, నడిగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మహానేత డాక్టర్ వైయస్సార్ 76వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, పేదలు, చిన్నపిల్లలు ఆరోగ్యంకై రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానేతగా ప్రజల హృదయాల్లో ఎప్పటికి నిలిచిపోతారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, సమన్వయ కమిటీ సభ్యులు వేపూరి సుధీర్, వేణుగోపాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల సోమయ్య, నడిగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శ్రీనివాస్, దున్నా లింగయ్య, కాసాని శివ కృష్ణ, నాగారపు రాము, శ్రీరాముల శ్రీనివాస్, గంటేపంగు విజయ్, హైమద్, మాతంగి మాధవరావు, డాక్టర్ గుజ్జా వీరస్వామి, దేవరంగుల నాగభూషణం, బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## పత్తి సాగుపై అవగాహన

**నడిగూడెం, జూలై 8, ప్రభాతవార్త:**
మండలంలోని సిరిపురం రైతు వేదికలో మంగళవారము పత్తి సాగుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానాకాలం సీజన్లో అధిక సాంద్రత పత్తి సాగుబడి పంట మెలకువలు గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాలి. వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పే విషయాలను రైతులు అవగతం చేసుకోవాలని ఏఈఓ రేణుక సూచించారు. పత్తి సాగులో పాటించాల్సిన పద్ధతులను తెలియజేశారు. అధిక దిగుబడి సాధనకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు.

**కోదాడ, జులై 8, ప్రభాతవార్త:**



దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనహృదయనేత అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ ్మనా రాయణ రెడ్డి, జిల్లా గ్రంధాల య చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై గల వైయస్సార్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీధర్, గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కుడుముల లక్ష్మీ ్మనారాయణ, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, ఖాజా గౌడ్, సైదిబాబు, ఖలీల్, మునీర్, నాగేందర్ రెడ్డి, దావల్, ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 50 లక్షల సిజిఎఫ్ నిధులు మంజూరు

*బీబీనగర్, జులై 8 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి 50 లక్షల సి జి ఎఫ్ నిధుల మంజూరి పత్రాలను మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్, మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, నాయకులు బాల నరసింహ్మా గౌడ్, బెజ్జంకి అమరేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ నక్కిర్త హరీష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు నక్కిర్త రామ్ చందర్ ముదిరాజ్, సోం సోం ప్రేమ్ కుమార్ ముదిరాజ్, నకిర్త కృష్ణ



ముదిరాజ్, సత్తయ్య ముదిరాజ్, ఆరు ముళ్ళ రాజు ముదిరాజ్, నకిర్త నరసింహ్మా ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని శ్రీహితకు బాసర త్రిబుల్ ఐటీలో సీటు

*బీబీనగర్, జులై 8 ప్రభాతవార్త*



:మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన శ్రీహిత కు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాల్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎస్ సి ఫలితాలలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలో మొదటి స్థానం సాధించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో శాసనమండలి చైర్ పర్సన్ గుత్త సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఇటీవల ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో అభినందన సభ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జి. బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన, గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందుతుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలే ప్రగతి సోపానాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన శ్రీహితకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. నర్సి రెడ్డి, డి. జ్యోతి, కె విద్యుల్లత, ముక్కెర్ల యాదయ్య, వి శ్రీనివాసులు, ఎం. ఉమ, బి. అశోక్ రెడ్డి, టీ. పురుషోత్తం రెడ్డి, ఎస్. కుమారస్వామి, ఉదయశ్రీ, బాపురాజు, శశికళ, అనిత, రాజేశ్వరి, మనోహరి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 282ను రద్దు చేయాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 8 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ.. రోజుకు 8 గంటల పని విధానాన్ని,10 గంటలకు పెంచడం సరికాదన్నారు. ఈ నిర్ణయంతో 139 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్నికి తూట్లు పొడిచారని ఆరోపించారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెల గాటమాడుతున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ నెలకు రూ.5 వేల ఇవ్వాలని ప్రభుత్వ రంగ స్థలాలను పరీక్షి ంచాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరీక్షి ంచాలని, ప్రభుత్వ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యేక పెట్టుబడులు ఉపయోగించుకోవాలని, స్కీం వర్కర్లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే



పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికులైన లారీ, ఆటో, అమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జీలను తగ్గించాలని పోలీస్, ఆర్టిఏ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, జక్క దయాకర్ రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, యాస బుచ్చిరెడ్డి, జల్ది రాములు, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, మజ్జిగ నరసయ్య, గుర్రం రాజమణి, అంబోజు రాములు, ఎండి నయీమ్, యాస నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇవ్వాలని గుడిసెలు వేసుకుని నిరసన

*భువనగిరి రూరల్ జూలై 8 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో నిరుపేదలైన 125 మందిని ఎంపిక చేసి పట్టా సర్టిఫికెట్ లు ఇచ్చి ఇండ్ల స్థలాలు కేటాయించకపోవడంతో సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలోగుడిసెలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు, పోరాటాలు చేశామని, పలుమార్లు హామీలు ఇచ్చిన అధికారులు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలని, జిల్లా కలెక్టర్ ఈ స్థలాన్ని సందర్శించి పేదలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తే పేదల తరుపున సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కల్లూరి నాగమణి, నాయకులు బర్ల వెంకటేష్ వల్దాసు అంజయ్య, కొత్త లక్ష ్మయ్య, కొత్త లలిత, దొడ్డి శంకర్, కలమ్మ అరుణ వరలక్ష్మి మంజుల, లింగంసుజాత, వడ్డెబోయిన వెంకటేష్ ఈర్ల రాహుల్, కలమ్మ బాధితులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*ఆత్మకూరు(ఎం), జూలై 8 ప్రభాతవార్త:*



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వయోధికులపై వేధింపులు నివారణ సంరక్షణ అనే అంశంపై సీనియర్ సిటిజన్స్ పిలుపు మేరకు ఈ వ్యాసరచన పోటీలను ఎంఈఓ కొత్త మహాదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ఇవ్వనున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మజ్జిగ లక్ష ్మణ్, అశోక్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్త కార్మిక సమ్మెకు ఐలు మద్దత్తు

*భువనగిరి రూరల్ జూలై 8 ప్రభాతవార్త*



:కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సమ్మెకు అల్ ఇండియా న్యాయవాదుల యూనియన్ ఐలు సంపూర్ణ మద్దత్తు ప్రకటించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కర్మిక చట్టాలను నాలుగు లేబర్ కొడులుగా కుదించడం కర్మిక హక్కులను హరించడమే అని, వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రోజుకు 10 గంటలకు తగ్గకుండా పని చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతిస్తూ జి ఓ ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బోల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తాడక మోహన్, పాల్వంచ జగత్, నేహాల్, సహాయ కార్యదర్శులు సీసా శ్రీనివాస్, సుదగాని శ్రీహరి, చింతల రాజశేఖరరెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ జూలై 8 ప్రభాతవార్త:*



మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని, నిరుపేదలకు, రైతులకు అనుకూలంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108, 104 లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో శిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ చిస్తి, తంగేళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేష్, బర్రె జహంగీర్, కుక్క దూగ సోమయ్య, ఎండి మజహర్, పిట్టల బాలరాజ్, ఈరపాక నరసింహ, ఎండి సలావుద్దీన్, గుర్రాల శ్రీనివాస్, ఎండి లైక్ అహ్మద్, కైరం కొండ వెంకటేష్, పెంట ప్రవీణ్, నరాల జంగయ్య, గ్యాస్ చిన్న, తాడూరి నరసింహ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ కి నివాళులు

*ఆత్మకూరు(ఎం), జులై 9 ప్రభాతవార్త:*

పేద ప్రజల సంక్షేమం కోసం కృషిచేసిన మహోన్నత నేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ సర్పంచ్ జన్నైకోడే నగేష్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగని మల్లేష్ గౌడ్, వర్కింగ్ ముద్దసాని సిద్ధులు గౌడ్, యాస లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, బొంత అంజయ్య, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్ గౌడ్, రంగ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో మంచి వైద్య సేవలు అందించాలి

### .డాక్టర్‌ను,సిబ్బందిని అభినందించిన కలెక్టర్



**నాంపల్లి,8జూలై,ప్రభాతవార్త:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం నాంపల్లి పిహెచ్‌సిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునేవిదంగా అవగాహన కల్పించడం.అదేవిదంగా వారి బంధువులకు,రోగుల సహాయకులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి భవానిని కలెక్టర్ అభినందించారు.రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం



చేశారు.అనంతరం ఆమె ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటేందుకు తీసుకుంటున్నచర్యలపట్ల డా.భవానిని అభినందించారు.అంతకుముందు కలెక్టర్ కెజిబివిని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం,ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను తెలుసుకున్నారు.తరగతిలో విద్యార్థులతో మాట్లాడారు.అక్కడ ఉన్న సమస్యలపై విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసకురాగా,వాటిపై నివేదిక పంపించాలని ఎంపిడివో శ్రీనివాస్ శర్మను ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి ధరఖాస్తులను ఆగష్టు 14లోగా పరిష్కరించాలని తహసీల్దార్ దేవ్‌సింగ్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వివిద శాఖల అధికారులు ఉన్నారు.

## ఇందిరకు ఘన సన్మానం



**నాంపల్లి,8జూలై,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ఐకెపి సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సమాక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిను ఎపిఎం వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో పని చేయడంద్వారా విజయాలు అందుతాయని అన్నారు.మహిళాశక్తి పాలసీ 2024 మహిళా సాధికారత,తదితర కార్యక్రమాలతో ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు.వివిద గ్రామాలనుంచి వచ్చిన గ్రామసమాక్య అధ్యక్షులు,సిసిలు, విబికెలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిసిలు సత్యనారాయణ,నాగమ్మ, సావిత్రి,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**చింతపల్లి,8జూలై,ప్రభాతవార్త:**

సంక్షేమ అభివృద్ధిలో వైఎస్సార్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచాయని పానుగంటి రాము అన్నారు.మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో దివంగత మాజీ సిఎం డా.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆదర్శ వృధ్ధాశ్రమంలో వృధ్దులకు పండ్లు,బ్రెడ్,బిస్కెట్స్ పంపిణీ చేశారు.విద్య,వైద్యం వ్యవసాయ రంగాలకు పెద్ద పీటవేసిన వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటారన్నారు.ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొప్పుల శ్రీను,గూడెల్లి కోటేష్,గజ్జల మల్లారెడ్డి,గునుకుల నరేష్,కొప్పుల నరేష్,కొప్పుల శ్రీనాథ్,వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎరుగండ్లపల్లిలో ఎస్ఎస్‌జి కేంద్ర బృందం పర్యటన

**మర్రిగూడ,8జూలై,ప్రభాతవార్త:**



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్రబృందం మర్రిగూడ మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో మంగళవారం పర్యటించింది.గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు,పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రం,డంపింగ్‌యార్డులను సందర్శించి అక్కడ వివరాలను ఆలయ పూజారి మంచన హరిబాబుశర్మను అడిగి తెలుసుకున్నారు.గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే కేంద్రం ఆదేశాలమేరకు వివిద ఇన్సిటిట్యూషన్స్,ఇండివిజల్ సోక్ పిట్‌లు,ఎస్ బిఎం ఆధ్వర్యంలో నిర్మించిన టాయిలెట్లు,చెత్త సేకరణ,సిగ్రిగేషన్ చేసే విధానం,అదేవిదంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బృందం ప్రతినిధులు అశోక్‌రెడ్డి,మొహినొద్దిన్,ఎంపిడివో మున్నయ్య,ఎంపివో రవికుమార్, ఇన్చార్జ్ ఎపిఎం వివేక్,పంచాయతీ కార్యదర్శి ఐ.శ్రవణ్‌కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం,పూజారి మణిశర్మ,రిపోర్టర్ ఎ.ముత్యాలు గౌడ్,పి.యాదయ్యగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మఠంపల్లి.జులై 08 ప్రభాతవార్త:**



మఠంపల్లి మండలం యాదాద్రి టౌన్ షిప్ ముందర కంప చెట్ల మధ్య ఖాళీ స్థలములో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అందాజ 35 సంవత్సరాల వయసుగల వ్యక్తి రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు తెలుస్తోంది మఠంపల్లి గ్రామంలో బిక్షాటన చేస్తూ చేతిలో పెట్రోల్ బాటిల్ పట్టుకొని తిరుగుతూ ఉండేవాడని ప్రత్యక్ష సాక్షుల సమాచారం రెండు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చుని అనుమానం వ్యక్తం చేస్తున్నారు మృతదేహాన్ని మఠంపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ ద్వారా హుజూర్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చ్రికి పోలీసులు తరలించనైనది.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చండూరు రూరల్,8జూలై,ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన ఇరివురికి మంజూరు అయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం లబ్దిదారులకు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె వెంకన్న పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన పగిళ్ల మల్లేష్‌కు రూ.68వేలు,మేడిపల్లి ప్రణయ్‌కు రూ.16వేలు మంజూరు అయ్యాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు అందేవిదంగా తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఇర్గి రాజు,పార్టీ సీనియర్ నాయకులు సుంకరి నర్సింహ్మా,ఏఎంసి డైరెక్టర్ తలారి నర్సింహ్మా,రామలింగేశ్వర స్వామి దేవాదాయ డైరెక్టర్ బోయపల్లి రాములు,సుంకరి శివనారి,బోయపల్లి సైదులు,బొడ్డు ముత్తయ్య,బొడ్డు ప్రభాకర్,ఇర్గి సాల్మన్,లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎస్సీబాలికల వసతిగృహంలో మరమత్తులు చేయించిన సత్యం గౌడ్



**చండూరు,8జూలై,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీబాలికల వసతిగృహంలో విద్యార్థినిల కోసం సరిపడా విద్యుత్ లైట్లను భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఏర్పాటు చేయంచారు.సరైన విద్యుత్ సౌకర్యంలేక విద్యార్థినీలు ఇబ్బందులకు పడుతున్నారనే విషయం తెలుసుకున్న ఆయన తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయించి వైరింగ్,లైట్లు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ సరైన విద్యుత్ సౌకర్యం లేక బాలికలు భయభ్రాంతులకు గురవుతుండటం,వర్షాకాలం విషపురుగులు సంచరించే సమయంకావడంతో విద్యుత్ మరమ్మతులు,లైటింగ్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. భవనం పైకప్పు పెచ్చులూడుతుందని,మౌలిక వసతులు సరిగ్గా లేవని అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించి భవనం మరమ్మత్తులు చేయించాలని, విద్యార్థినిలకు చదువుకునేందుకు,నిద్రించేందుకు వసతి గృహంలో మౌలిక సదుపాలు త్వరితగతిన కల్పించాలని కోరారు.

## ఘర్షణకు పాల్పడిన IIమంది తహసిల్దార్ ముందు బెండవర్

**మునగాల జులై 8 ప్రభాతవార్త**

ఘర్షణకు పాల్పడిన 11 మంది వ్యక్తులను తాసిల్దార్ ముందు బెండవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మాధవరంలో పీర్ల పండుగ సందర్భంగా ముస్లింలు రెండు వర్గాలుగా ఏర్పడి వివాదానికి పాల్పడడంతో 11 మంది వ్యక్తులను బెండోవర్ చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలు విగాదం కలిగిస్తే



ఉపేక్షి ంచేది లేదన్నారు.మండలంలోని ప్రతి ఒక్కరు శాంతిభద్రతలకు విగాదం కలిగించకుండా నడుచుకోవాలన్నారు.

# వైఎస్సార్ పేదల పాలిట దేవుడు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ మ్రనరసింహ**

**చిట్యాల రూరల్, జూలై 08, ప్రభాతవార్త :** వైఎస్సార్ పేదల పాలిట దేవుడని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ మ్రనరసింహ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయన పాల్గొని గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ఫీజు రీయింబర్స్ మెంట్ తో విద్యకు వెనకబడిన కుటుంబాలకు వెలుగు చూపారన్నారు. ఉచిత విద్యుత్తుతో రైతన్నల బతుకుల్లో వెలుగులు నింపారని, జలయజ్ఞంతో ఎండిన పొలాలను సస్యశ్యామలంగా మార్చారని గుర్తుచేశారు. ఇళ్ల పథకాలు, పెన్షన్లతో ప్రతీ పేదవాడి ఇంట్లో ఓ ఆశ వెలిగించారని పేర్కొన్నారు. ప్రజల కోసం పాలన చేసిన మహానేత వైఎస్సార్ అని, అలాంటి నాయకుడు రాజకీయాల్లో అరుదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం



వెంకటేశం, మండల నాయకులు అద్దెల లింగారెడ్డి, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం, దేవాలయం మాజీ చైర్మన్లు కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం అధ్యక్షుడు మారగోని యాదయ్య, సీనియర్ నాయకులు అంతటి నర్సింహ గౌడ్, కాటం సత్తయ్య, అంతటి రాజు, ఏనుగు సుధాకర్ రెడ్డి, జనగాం సత్యనారాయణ, అంతటి సాయి, కురాకుల సురేష్, అంశల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ గాంధీభవన్లో బోనాల పండుగ సంబరాల లో పాల్గొన్న గాజుల సుకన్య. శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త జూలై 8*



తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలను చాటి చెప్పుతూ సోమవారం రోజు గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు నాయకత్వాన బోనాల పండుగ సంబరాలు. అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ అమ్మవారి కృపా కటాక్షం తెలంగాణ ప్రజలందరి పైన, మన ప్రభుత్వం పైన ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా. ఆ అమ్మవారికి పూజలు నిర్వహించి బోనాలు సమర్పించుకోవడం జరిగింది. ఈ ఉత్సవాలలో మహిళ మణులతో కలిసి బోనమెత్తిన గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్

# రామనరసింహారెడ్డికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నివాళి

*చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి రామ నరసింహారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.. కాగా మంగళవారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా పాల్గొని రామ నరసింహారెడ్డి చిత్రపటానికి



పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రామనరసింహారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి వెంట కర్నాటి ఉప్పల్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఆవుల అయిలయ్య, సింగిల్విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, కొలను వెంకటేష్ గౌడ్, అద్దెల లింగారెడ్డి, జనగాం నర్సింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య, మెండె సైదులు, కోనేటి ఎల్లయ్య, బట్టు అయిలేష్, కందాటి రమేష్ రెడ్డి, మేడి నర్సింహ, బాతరాజు రవీందర్, దోర్నాల రామచంద్రయ్య, మేడి కృష్ణయ్య, మేడి ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మినీ కిట్స్ పంపిణీ చేసిన,ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త జూలై.0 8*



నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతీయ ఆహార భద్రత !! పోషణ నిర్వహణ పథకం ద్వారా మినికిట్స్ పంపిణీ చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జానీ మియా, ఏనుగు రఘుమారెడ్డి, లింగాల వెంకన్న శ్రీనివాస్ రెడ్డి బిక్షం రెడ్డి స్థానిక కౌన్సిలర్లు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# టిబి ముక్తభారత్ పై అవగాహన సదస్సు



**చిట్యాల, జులై 8, ప్రభాతవార్త** టీబి ముక్తభారత్ 100 రోజులలో భాగంగా మంగళవారం స్థానిక ఇందిరా శక్తి భవన్లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా సామూహిక ప్రసార సాధన అధికారి తిరుపతయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేశం సామాజిక ఆరోగ్య అధికారి నరసింహారావు లు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. టీవీ లక్షణాలున్న వ్యక్తులను గుర్తించిఆశా కార్యకర్తల దృష్టికి తీసుకొస్తే వారి నుండి నమూనాల స్వీకరించి వ్యాధి నిర్ధారణ అయితే వారికి చికిత్స అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జోషి, కమల కుమారి, వెంకట రమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు స్వరాజ్యం ధనలక్షి మ్రి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ



**చిట్యాల రూరల్, జూలై 08, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ చార్టర్ మెంబర్ లయన్ కర్నాటి రామ నరసింహారెడ్డి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ జనగాం రవీందర్ గౌడ్ ఇతర సభ్యులతో కలిసి స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో నిమగ్నమైన రామనరసింహారెడ్డి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పౌరులైన విద్యార్థుల్లో ఆరోగ్యవంతమైన జీవనశై, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధానకార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, అవినేని రమణయ్య చౌదరి, గంగాపురం భాస్కర్ గౌడ్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, రంగ వెంకటేశ్వర్లు, దంతూరి సైదులు గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని వినతి

**చిట్యాల, జులై 8, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో పోవడంతో దోమల బెడదతో అనారోగ్యం బారిన పడుతున్నారని తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు కాలనీవాసులు మంగళవారం దొరికి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో సబ్ రోడ్లను మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం కాళీ ప్లాట్లలో మద్యం సేవిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఎస్సై రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొంతం యాదిగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్తా సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గంజి యాదగిరి, కోశాధికారి గంజి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, బొల్లోజు సాంబమూర్తి, బింపాక లింగస్వామి,చెరుపల్లి గోవర్ధన్, అంతటి వెంకటేష్, వడ్డేపల్లి నరసింహ, కర్నాటి లక్ష్మణ్ తదితరులున్నారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**చిట్యాల, జులై 8, ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎద్దులపూరి కృష్ణ, ఇబ్రహీం, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్, గజ్జల భాస్కర్, ఇమ్మడి వెంకన్న, గంగాపురం గణేష్, రేముడాల మధు, చెరుకుపల్లి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక సమ్మెకు పి ఆర్ పి ఎస్ పూర్తి మద్దతు

**చిట్యాల, జులై 8, ప్రభాతవార్త** లేబర్ కోడ్ బిల్డింగ్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల తొమ్మిది న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు ప్రజా పోరాట సమితి పూర్తి మద్దతు ఇస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు నూనె వెంకటస్వామి తెలిపారు. సమ్మెలో పాల్గొనకుండా ఇబ్బంది పెట్టే ఫ్యాక్టరీల గేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు వరికల గోపాల్ ప్రజాపతి, నాగేంద్ర యాదయ్య, బర్రె సంజీ,వ దొండ లింగస్వామి యాదవ్ లు ఉన్నారు.

# నల్లగొండ వార్త

## ఎం ఆర్ పి ధరలకు మించి ఎరువులను అమ్మినా వారిపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ .ప్రతినిధి. ప్రభాతవార్త .జూలై .08** జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువులు సరిపోయినంతగా నిల్వలు ఉన్నాయని, అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని అన్ని మండలాలలో తగినంతగా ఎరువుల నిలువలు ఉన్నాయని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి ఎరువుల కొరతలేదని ,జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతిరోజు 9000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. అంతేకాక జూలై 15 నుండే ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



ప్రైవేటు ఎరువుల డీలర్లు లేదా ఇతరులు ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, యూరియా ఇతర ఎరువులు అమ్మేందుకు ఇతర ఎరువులతో ఎట్టి పరిస్థితులలో లింకు పెట్టవద్దని, ఎవరైనా అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాలలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాల ను విడుదల చేశారు.

## జులై 9 సార్వత్రిక సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు పట్టణంలో పలుచోట్ల నిరసనలు

*నల్గొండ టౌన్ జూన్ 08, ప్రభాత వార్త:*



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాల పోరాట కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో కతాల గూడెం, భాస్కర్ టాకీస్ అడ్డా, వలస కార్మికుల అడ్డా, రామగిరి, ప్రభుత్వ హాస్పిటల్ చౌరస్తా, మహిళా ప్రాంగణం, శివాజీ నగర్, మర్రిగూడెం, పద్మ నగర్, పెద్ద బండ తదితర ప్రాంతాలలో ప్లే కార్డులతో సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు ,ఐద్వా ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆవాజ్ సంఘాల నాయకులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్, ఎస్.కె మహబూబ్ అలీ లు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే వెనక్కి




తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు, రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు అప్ప చెప్పవద్దని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని ఆరోపించారు. కేంద్రం, రాష్ట్రం తోడుదొంగల్లాగా కార్మికుల పని గంటలు పెంచి దోపిడిని కొనసాగించాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ,రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు ఇచ్చిన జూలై 9 సార్వత్రిక సమ్మె ,గ్రామీణ బంద్ కు ప్రజా సంఘాల పోరాట వేదిక సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందని వారన్నారు. పలుచోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి భూతం అరుణ, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు అద్దంకి నరసింహ, పాక లింగయ్య, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు, కుంభం లక్ష్మమ్మ, సర్దార్ అలీ, పనస చంద్రయ్య, పల్లె నగేష్ ,కత్తుల యాదయ్య, కడారి నరసింహ, రాజు, భద్రయ్య ,శ్రీవాణి, సాగర్ల మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు ప్లాట్లు

### చదరపు గజం రూ.28,500 కు కొనుగోలు

### సుమారు రూ. 9 కోట్ల ఆదాయం



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జూలై 8** నల్గగొండ దేవరకొండ రోడ్ హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ ఐజి, ఎంఐజి ప్లాట్లు మంచి ధరతో హ్యాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మంగళవారం నాడు నిర్వహించిన వేలంలో 21 ప్లాట్లు అమ్ముడయ్యాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ. 8,97,48,600/(సుమారు 9 కోట్లు), మేర ఆదాయం వచ్చింది. వీటిలో పలు ప్లాట్లను నిర్ణయించిన ఆఫ్ సెట్ ధర కంటే దాదాపు రెట్టింపు ధరతో వేలం పాటలో కొనుగోలు చేశారు. హెచ్ ఐ జి , ఎంఐజికి చెందిన 27 ప్లాట్ల విక్రయానికి హౌజింగ్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో భాగంగా నిర్వహించిన వేలం పాటలో అధిక సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. చదరపు గజానికి హెచ్ఐజి ప్లాట్ కు రూ.15 వేలు, ఎంఐజి స్థలానికి రూ.13 వేలుగా ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా హెచ్ ఐ జి ప్లాట్ ను గరిష్టంగా రూ.28,500 ధరకు కొనుగోలు చేశారు. మరో రెండు హెచ్ ఐజి ప్లాట్ల ను కూడా నిర్ధేశిత ఆఫ్ సెట్ ధర కంటే అధికంగా రూ. 25,500 కు, రూ. 24,000 లకు వేలం పాటలో కొనుగోలు చేశారు. ఎంఐజి ప్లాట్ల విషయంలో 220 చదరపు గజాల ప్లాట్ గరిష్టంగా 23,500 వరకు ధర పలికింది. అన్ని ప్లాట్లకు కూడా కనీస ధర కంటే అధికంగానే చెల్లించి కొనుగోలు చేయడం విశేషం. ఇలా మొత్తం మీద ఈ కాలనిలో 4660 చదరపు గజాల విస్తీర్ణంలోని వివిధ రకాల ప్లాట్లను విక్రయించగా, సగటున ఒక్కో చదరపు గజం స్థలానికి రూ. 19.069 పలికింది

## మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి



**కట్టంగూర్, జూలై 8, ప్రభాతవార్త,** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబరాలు కట్టంగూర్ లోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సమాఖ్య అధ్యక్షురాలు అయితగోని ఝాన్సీ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి సంబరాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేకంగా అందిస్తున్న స్కీమ్స్ ప్రమాద బీమా, లోన్ బీమా, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, స్కూల్స్ రిపేర్ మరియు స్కూల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్, గ్యాస్ సబ్సిడీ, ఫ్రీ బస్సు, మహిళా క్యాంటీన్స్, మండల సమాఖ్యలకు మరియు జిల్లా సమాఖ్యలకు బస్సుల కొనుగోలు , పెట్రోల్ బంకులు తదితర స్కీములు అన్ని గ్రామస్థాయిలో ఉన్న అన్ని సంఘాల సభ్యుల వరకు చేరేలా మండల, గ్రామస్థాయి స్వయం సహాయక సంఘాల పదాధికారులు తెలియజేయాలని కోరారు. ఇందిర మహిళా శక్తి సంబరాలలో భాగంగా సంఘాలలో లేని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని , 15 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలకు కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రేపు అన్ని గ్రామాలలో గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించి ఇందిర మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగ్ శంకర్, జిల్లా వెంకన్న, మండల సమాఖ్య కార్యదర్శి తండు రేణుక కోశాధికారి గద్దపాటు రేణుక, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అప్పాజీపేట (క్లస్టర్) రైతు వేదిక భవనంలో రైతు నేస్తం కార్యక్రమం

### క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన ఏఈఓ చింత దేవేందర్



**నల్గొండ రూరల్ జూలై 08, ప్రభాత వార్త:** నల్గొండ మండల పరిధిలోని అప్పాజీపేట గ్రామ క్లస్టర్ రైతు వేదిక భవనంలో క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల రైతులకు ఖిరైతు నేస్తంఖి కార్యక్రమంపై ఏఈఓ చింత దేవేందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఉద్యాన విశ్వవిద్యాలయం చేపట్టిన కార్యక్రమాలు, బీదీశిలీ పత్తిలో అధిక సాంద్రత విధానము, ఫామ్ ఆయిల్ కల్టివేషన్, లీ।దీబీ మీద రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


## మెరుగైన చికిత్సకై కార్యకర్తకు కూనంనేని ఎల్ ఓసీ

*డిండి, జూలై 8, ప్రభాత వార్త:*



డ్తిండి మండలంలోని తవక్లాపూర్ సిపిఐ గ్రామ శాఖ కార్యకర్త భయ్యా శ్రీను కుమా రుడు భయ్యా వంశీ చైతన్య కీళ్ల నొప్పులతో బాధ పడుతుండగా మెరుగైన చికిత్స ఖర్చుతో కూడుకోవడంతో మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు ను కలిసి విషయం చెప్పగా అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్త కుమారునికి మెరుగైన చికిత్స కోసం 2,50,000 / రూపాయల విలువగల ఎల్ఓసి సాంక్షన్ చేసి పార్టీ కార్యకర్త కుటుంబానికి భరోసా కల్పించారు. సంభంధిత ఎల్ఓసీ ని గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ చేతుల మీదుగా బయ్య శ్రీనుకు అందజేశారు. కుమారుని వైద్యం కోసం భరోసా నిచ్చిన సాంబశివరావు కు శ్రీను ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్ పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్ష



**డిండి, జూలై 8, ప్రభాతవార్త** బూత్ స్థాయి అధికారులకు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యా లయంలో మంగళవారం రోజున ఆర్.డి.ఓ రమణారెడ్డి హాజరై పలు సూచనలు చేశారు. అసెంబ్లీ కానిస్టెన్సీ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

......కోదాడ, జూలై 8, ప్రభాతవార్త:

గడిచిన 10 ఏళ్లలో తను చేసిన దందాలు, మోసాలు ఇప్పుడు గుర్తొస్తున్నాయని, అభివృద్ధి చూసి ఓర్వలేక, ప్రజల వద్దకు పోలేక, రాజకీయ లబ్ధి కోసమే బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారం చేస్తున్నాడని, అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ముత్తు వరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య లు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉత్తమ్ దంపతులపై మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా



ఖండిస్తున్నట్లు తెలిపారు. బి ఆర్ ఎస్ పాలనలో నియోజకవర్గంలో మట్టి దందా, ఇసుక దందా, గంజాయి దందా మాజీ ఎమ్మెల్యే అనుచరులు తో జరిగిందని ఆరోపించారు. అది మర్చిపోలేక తను చేసిన దందాలను ఇప్పుడు గుర్తు తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో 1800 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, రాబోయే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధికి ఉత్తం దంపతులు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేసినట్లయితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీధర్,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కుడుముల లక్ష్మీనారాయణ, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, ఖాజా గౌడ్, సైదిబాబు, ఖలీల్, మునీర్, నాగేందర్ రెడ్డి, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ప్రయాణం ఇలా .... ప్రమాదాలు జరగవంటే ఎలా

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త

రహదారులపై నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా కొంత మందిలో ఇంకా మార్పు రావడం లేదు. రహదారులపై ప్రయాణించేటప్పుడు భద్రతమరిచి ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకు లోనై ప్రాణాలు వదిలేస్తున్నారు. ప్రధాన రహదారులతోపాటు వివిధ గ్రామాలకు, పల్లెలకు, తండాలకు వెళ్లే గ్రామీణ ప్రజలు ఆటోలలో, ట్రాక్టర్లలో పరిమితికి మించి ఎక్కి ప్రయాణం చేస్తూ తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి హుజూర్‌నగర్ ప్రాంతంలో నిత్యం కనపడుతుంది. ప్రభుత్వం ఆర్టీసి బస్సులతోపాటు ప్రయాణీకులకు అందుబాటులో అనేక ఆటోలు ఉన్నా కొంత మంది వస్తు రవాణాకు ఉపయో

గించే ట్రాలీలు, ట్రాక్టర్లపై సర్కస్ ఫీట్లు చేస్తూ ఇంటికి, మార్కెట్‌కు, లేదా టౌన్‌కు తొందరగా వెళ్లాలనే ఆలోచనతో చేస్తున్న ప్రయాణాలు వారి ప్రాణాల కు ముప్పు తెస్తున్నా కొంత మందికి చలనం లేకుండా పోతుంది. గతంలో అనేకసార్లు ట్రాక్టర్లు, ఆటోల ఇతర వాహనాల రోడ్డు ప్రమాదం జరిగిన సంద ర్భంలో అన్ని చోట్ల



వాహనాలలో పరిమితికి మించి ప్రయాణం అలాగే ప్రజా రవాణాకు సంబంధం లేని ట్రాక్టర్లు, లారీలు, గూడ్స్ వాహనాల ప్రయాణ

మే కారణం. గ్రామీణ ప్రజలను ఈ విషయంలో చైతన్యపరిచే కార్యక్రమాలను రవాణశాఖ, పోలీస్‌శాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వినవస్తు న్నాయి. గ్రామీణ ప్రాంతాల కూలీలు, పారిశ్రామిక పనులు, పత్తి, మిర్చి, వ్యవసాయ నాట్ల కోసం ప్రయాణించేటపుడు ఇలాంటి వాహనాలలో తరలిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నా సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హుజూర్‌నగర్ పట్టణం నుంచి మేళ్లచెరువు, మట్టపల్లి, యాతవాకిళ్ల,అంజలీ పురం, లక్కవరం తదితర గ్రామీణ ప్రాంతాలకు సరైన ఆర్టీసి బస్ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది ఆటోల ద్వారానే ప్రయాణిస్తున్నారు. అయితే ఈ ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆటోలు సరైన కండిషన్‌తోపాటు డ్రైవర్లకు లైసెన్స్‌లు లేకపోవడం, ఒక ఆటోలో నలుగురు మాత్రమే ప్రయాణించాల్సి ఉండగా ఒక్కొక్క దాంట్లో 10 నుంచి 12 మంది ప్రయాణీకులను తరలిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణమవుతున్నారు. ఈ విషయంలో కొంత మంది యూనియన్లుగా ఏర్పడి సంబంధిత అధికారులకు ముడుపులు ఇస్తుండటం వల్లనే అలాంటి ఆటో డ్రైవర్లను చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని వార్తలు వినపడుతున్నాయి. రోడ్డుప్రమాదాలు జరగకుండా కేవలం ట్రాఫిక్ నిబంధనలే కాకుండా ప్రయాణీకులను చేరవేసే ప్రైవేట్ వాహనాలను అధికారులు సరై న ధృవపత్రాలు ఉన్నాయా లేవా చూడాలని, అలాగే లైసెన్స్ లేని డ్రైవర్లు వాహనాలను నడపకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రోడ్డు ప్ర మాదాల నివారణకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## మోడీ పాలనపై విమర్శలు మానుకోవాలి



గరిడేపల్లి, జూలై 8, ప్రభాతవార్త :

కేంద్రంలో మోడీ పాలన పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విమర్శలు మానుకోవాలని మండల వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ అనంత గురవయ్య గౌడ్ కోరారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై మోడీ పాలనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిందలు వేయడం సమంజసం కాదన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా దేశ ప్రధాని మోదీ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గతంలో యూరియా కోసం రైతు లు ఎన్నో ఇబ్బందులు పడే వారిని తిండి నిద్రాహారాలు వదిలి ఎరువుల దుకాణాల వద్ద పడి కాపులు కాసిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి మోడీ పాలనలో యూరియాకు సబ్సిడీ ఇచ్చి రైతులని ఆదుకున్న విషయం వాస్తవం కాదా అన్నారు. కేవలం నిరాధా రమైన ఆరోపణను బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ బురద చల్లి ప్రయత్నాన్ని మానుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ పోవాలని అలాంటిది బిజెపి ప్రభుత్వంపై ఇకనైనా నీచమైన మాటలు కాంగ్రెస్ పార్టీ మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోరైతులకు యూరియాఇబ్బందులేకుండాచూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్లోకి తరలి వెళ్లకుం డా రైతులకు అందుబాటులో ఉంచి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో నర్సింగ్ అంజయ్య గౌడ్, జనగల శ్రీనివాస్, చిత్తలూరి సోమయ్య, నర్సింగ్ నాగ సైదులు, మేకపోతుల వీర ప్రసాద్, మండవ సత్యం పాల్గొన్నారు

## 17 న దేవాలయాల భూముల కౌలు బహిరంగ వేలం

మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని రేవూరులో గల వేణుగోపాలస్వామి, శ్రీసిద్ధిలింగేశ్వర స్వామి, శ్రీఆంజనేయస్వామి, రంగనాయకస్వామి దేవాలయాలకు చెందిన వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. భూములకు సరైన కౌలు రానందున ఈ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదిననిర్వహించేందుకు నిర్ణయించారు. రైతులంతా 17వ తేదీన కౌలు వేలం కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు,ఆలయ చైర్మన్ గాయం రాజశేఖర్‌రెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,లక్ష్మణరావుతోపాటు ఆలయ కమిటీల సభ్యులు,ధర్మకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో దోమల నివారణకు చర్యలు

నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా 36వ రోజుమంగళవారం స్థానిక బిసి ఎస్ టి ప్రభుత్వ వసతి గృహాలలో దోమల నివారణకు స్ప్రే చేసి చర్యలు తీసుకున్నారు ,పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులోని లైబ్రరీ బజారు యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీయించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు.విది వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను, ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

## క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి కమిటి సమావేశం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త

మున్సిపాల్టీ ఆధ్వర్యంలో నూతనంగా పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి,నిర్వహణ కమి టి ఎన్నిక విషయమై మంగళవారం టౌన్‌హాల్‌లో అన్ని క్రిస్టియన్ సంఘాల నిర్వాహకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మిస్తున్న క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి నిర్వహణకు సంబంధించి అందరు పాస్టర్ల సంఘం నాయకులు ఒక అభివృద్ధి కమిటీని ఎన్నిక చేసుకోవడంతోపాటు ఈ స్మశాన వాటికను అందరు క్రైస్తవ సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఏఈ వినోద్‌కుమార్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్,పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులు కోటీశ్వరులు కావాలి



మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త

స్థానిక మండల మహిళ సమాఖ్య భవనంలో మంగళవారం జరిగిన మండలస్థాయి సమభావన మహిళ సంఘాల సమావేశంలో ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో గల సమభావన మహిళ సంఘాల సభ్యులు అందరు కోటీశ్వరులు కావాలని కోరారు. ఇ సమభావన సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సోలార్ విద్యుత్ ప్లాంట్లు నిర్వహణ, ఆర్టీసి బస్సుల నిర్వహణ, మహిళ శక్తి క్యాంటీన్లు, పాల డెయిరీలు, వాహనముల ద్వారా గ్రామ గ్రామాన, వాడ వాడనా మొబైల్ సంచార చేపల అమ్మకం, పెరటి కోళ్ల పెంపకం, వడ్డీలేని రుణాలు, పలు పథకాలను మహిళలు ఉపయోగించుకొని ప్రతి మహిళ కోటీశ్వరురాలు కావాలని కోరారు. ఈనెల 16వ తేది వరకు గ్రామ గ్రామాన సమభావన మహిళ సంఘాల సమావేశాలు శ్రద్ధగా నిర్వహించి ఇందిర మహిళ శక్తి సంబరాల గురించి, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి వివరించాలని కోరారు. ఈ సమావేశంలో లలిత, గురుమూర్తి,నర్సింహారావు,గోపి,సైదమ్మ,మంగమ్మ,వీరకు మా రితోపాటు అన్ని గ్రామాల మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆషాడంగోరింటాకు మహోత్సవం





నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త

ఆషాడ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు మహోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా ఘనంగా సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, గోరింటాకు అనేది మన సాంప్రదాయానికి సంస్కృతి చిహ్నం ఏ పండగ అయినా వేడుకైనా శుభకార్యాలలో ముందుగా గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి గోరింటాకు అంటే గౌరీ ఇంటి ఆకు గౌరీదేవి చిన్నతనంలో ఆడుకుంటూ రజస్వరాలు అవుతుంది ఆ సందర్భంగా భూమి మీద పడ్డ రక్తపు బిందువు ద్వారా మొలచిన గోరింటాకు మొక్క కాబట్టి ప్రతి శుభకార్యంలో గౌరీదేవికి ప్రత్యేకత గోరింటాకు మగువలందరూ ఎంతో ఇష్టంగా పెట్టుకుంటారు అంత విశిష్టత కలిగిన గోరింటాకు ఎన్నో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి అలాంటి వేడుకను ఎంతో ఆనందంగా మగువలందరూ ఆషాడమాసం రాగానే గోరింటాకు వేడుక జరుపుకుంటారు ఇది శుభానికి ఆరోగ్యానికి సంబంధించిన మన భారతీయ సంస్కృతి ఈ మహోత్సవంలో వీరవెల్లి శ్రీలత గెల్లి లక్ష్మి గరిణె అనురాధ రాచకొండ స్వాతి యాద సంతోషి పోలిశెట్టి ధనలక్ష్మి గెల్లిఅనుష యాదస్వాతి గెల్లీలత శ్రీలక్ష్మి దేవరశెట్టి చీదర్ల గోపిక తదితరులు పాల్గొన్నారు

## ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్త సమ్మె

మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త

కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయంజరుగుతుందని, ఈ చట్టాలు ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలో ఉన్న తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైంది కాదన్నారు.కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక



సమ్మెలో కార్మికులు, కర్షకులు రైతులుఉద్యోగులు ఉపాధి కూలీలు సంఘటిత అసంఘటితంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్,పాండు, రామ్మూర్తి, సత్యనారాయణరావు, కోటిరెడ్డి, పిల్లుట్ల సైదులు, చౌగాని వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదుమార్పులు, చేర్పులు బిఎల్ఓ తదితరవిషయాలపై బూత్ లెవల్ ఆఫీసర్స్, బూత్ లెవల్ సూపర్‌వైజర్లకు జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమాన్నిస్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ-324,325,326 ప్రకారం, ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి ఈనెల 1.7.2025 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరుఓటరుగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శర్మ, ఎన్నికల నాయబ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, జిల్లాస్థాయి



మాస్టర్ ట్రైనర్లుగుడిపాటి కోటయ్యయాదవ్, పోలేబోయిన జనార్ధన్,అంబటి శ్రీను, గోవర్ధన్‌రెడ్డి, సైదిరెడ్డి, ఉస్మాన్ తహశీల్దార్‌కార్యాలయ అర్ఐలు సత్యనారాయణ, ఠాగూర్ రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన

త్రిపురారం. ప్రభాతవార్త:

స్వయం సహా యక సంఘాల స్వయం ఉపాధి,ఆ ర్థిక స్వావ లంబన, జీవనోపాదుల పెంపే లక్ష ...యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్వయం సహాయక సభ్యులు అవగాహన కలిగి ఉండాలని డి ఆర్ డి ఓ డి పి ఎం చందా రామలింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన గ్రామ సంఘాల ఆఫీస్ బే రర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాలలో చేరని వారిని సంఘాలలో చేర్పించడం, పి డబ్ల్యు డి సంఘాల ను ఏర్పాటు చేయడం, కిశోర బాలికలతో పాటు 60 ఏళ్ళు నిండిన వృద్ధులకు సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. 20242025 ఆర్థిక సంవత్స రానికి గాను 394 మంది కి బ్యాంకు లింకేజీ ద్వారా రూ 4075.53 కోట్లు, 2025 2026 ఆర్థిక సంవత్స రానికి గాను రూ 4708.35 కోట్లు ఇప్పించడం జరిగిందన్నారు. మూడు నెలల్లో 66 సంఘాలకు రూ 1013.20 కోట్ల రుణం ఇప్పించడం జరిగిందన్నారు. ఈ నెల 9న మండలంలోని 54 గ్రామ



సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి స్వయం సహాయక సంఘాల సభ్యులు అక్షరాస్యత, ఆర్థిక మదింపు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు మాట్లాడుతూ అనంతరం ఉత్తమ మహిళా సంఘ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ అశోక్ కుమార్, ఏపీవో శ్యామల, సీసీలు దేవ్ సింగ్, హేమనాయక్,మురళి, ఎమ్మెస్ ఓ బీ లు నాగమణి, పద్మ, నాగలక్ష్మి ...సి ఓ

## యూరియా నిల్వ లపై ఆందోళన చెందవద్దు

### : జిల్లా వ్యవసాయ అధికారి శ్రవన్ కుమార్.

మిర్యాలగూడ. జూలై 8 ప్రభాతవార్త:



ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో వివిధ పంటలకు అవసరమైన యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాటిపై రైతులు ఆందోళన చెందవద్దని నల్గొండ జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని, ఈపాస్ మిషన్ ల ద్వారానే విక్రయాలు జరిపి అవసరమైన రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. నిలువల పట్టికపై ఏరోజు ధరలను ఆరోజు ప్రదర్శించి గరిష్ట ధరల కు విక్రయించాలన్నారు. హోల్ సెల్, టోకు ధరల డీలర్ల తో పాటు మార్కెట్ సహకార సంఘాల ద్వారా సుమారు 70 వేల మెట్రిక్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదన్నారు. ఎరువుల విక్రయాలను అక్రమాలకు పాల్పడితే షాపులు సీజ్ చేస్తామన్నారు. ఆయన వెంట ఇంచార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తెల్ల జవహర్ బాబు తదితరులున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. జూలై 8 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పిస్తుందని. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు,అధికారులు అందిస్తున్న పలు సూచనలు, సలహాలను పాటించి ఆధునిక నూతన సాంకేతికత పరిజ్ఞానంతో కూడిన మెలకువలతో వ్యవసాయాన్ని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ పరిధిలోని దామర చర్ల,మాడుగులపల్లి, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన రైతులకు నూతనంగా అభివృద్ధి చేసినకంది విత్తనాల మినీకిట్లను ఉచితంగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు శివరాం, రుశేంద్ర మణి, సరిత, ఏ ఈవోలు అజ్మీర సైదులు, పార్వతి, ప్రియాంక,నరేష్,లావణ్య, రమేష్. అఫ్రీన్, రైతులు తదితరులున్నారు.






## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### -ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న

మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త



ఈనెల 9న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలనిఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న తెలిపారు. మంగళవారం స్థానికంగాఆయన మాట్లాడుతూ మోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల దాటిందని, పలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై బారాలు మోపుతున్నాడని ఆరోపించారు. కార్మిక హక్కులనుకాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తుందనివిమర్శించారు.కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఆయన వెంట చీఫ్ జిల్లా ఉపాధ్యక్షులుపరికె వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎస్‌కె చాంద్‌పాషా, తమ్మడబోయిన రాములు, గోపిశెట్టి అంజనేయులు, రవిలున్నారు.

## వితంతు వికలాంగుల కోసం రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త



వితంతు వికలాంగుల కోసం రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుందనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎంపిడిఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు వికలాంగులు, వితంతు పెన్షన్ దరఖాస్తుదారులు ఆగస్టు15లోపు తిరిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని . అధికారులు, నాయకులుప్రజకులు అవగాహన కల్పించి లబ్దిదారులకు అందజేయాలన్నాని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ,మాతంగి రమేష్, అలివేలుమంగమ్మ, శర్మ, ఎంపిఓ లలిత, సిబ్బంది మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పొరుగు సేవల ఉద్యోగుల పట్ల ప్రభుత్వమొం డివైఖరి ని విడనాడాలి

మిర్యాలగూడ. జూలై 8 ప్రభాతవార్త :

గత 14 ఏళ్లుగా, ప్రభుత్వ సంస్థలు సొసైటీలలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోరు గు సేవల ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహ కాధ్యక్షులు సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం దామర చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగుల ను తొలగిస్తున్నారని, సీలు పరువు సేవల ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, తమ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## ఎయిమ్స్ లో రక్తదాన శిబిరం

బీబీనగర్ జూలై 8 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్అహంతెం శాంతా సింగ్, అకాడమిక్స్ డీన్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, ఆఫీసియేటింగ్ డీన్ డాక్టర్ సంగీత సంపత్, మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా నాయకత్వం ట్రాన్స్ ఫ్యూజన్ మెడిసిన్ విభాగం, బ్లడ్ బ్యాంక్ విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ హైదరాబాద్ తో కలిసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.విద్యార్థులు రక్తదానాన్ని చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు

## నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త



జూలై 9 బుధవారం రోజున జరిగే భారతదేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కార్మిక విభాగం అ నుబంధ భవన నిర్మాణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ముస్తఫా అన్నారు. మంగళవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడంతోపాటు ప్రభుత్వరంగ సంస్థల ను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పెట్టుబడిదారీ వర్గాలకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తుందని విమర్శించారు. దేశంలో 50 కోట్ల మంది పైగా సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు వివిధ రంగాల్లో పని చేస్తున్నారని వారి సంక్షేమ మరిచి పూర్తిగా సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేయ డాన్ని ఆయన తప్పుబట్టారు. ఔట్ సోర్సి ంగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దుగ్గి నర్సి ంహారావు, షేక్ రఫీ, మట్టయ్య, అభిరామ్, పాల్గొన్నారు.

## 17న టిడిపి సైకిల్ యాత్ర



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త

ఈనెల 17న నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం నుంచి హుజూర్‌నగర్ పట్టణం వరకు జరిగే తెలుగుదేశం పార్టీ యువగళం సైకిల్‌యాత్రను జయప్రదం చేయాలని టిడిపి పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇక్కడ నాయకుల సమావేశంలో సైకిల్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 17న ఉదయం తాళ్లమల్కాపురం గ్రామం నుంచి 9.45 ని.లకు సైకిల్ యాత్ర ప్రారం భమై కీతవారిగూడెం, రాయినిగూడెం, గోపాలపురం గ్రామాల మీదుగా హుజూర్‌నగర్ పట్టణానికి చేరుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపా రు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందిం చడం జరుగుతుందన్నారు. ఈ సైకిల్ యాత్రను టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సి ంహులు ప్రారంభిస్తారని కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొంటారని నియోజకవర్గంలో ని పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, ఎన్‌టిఆర్, చంద్రబాబునాయుడు అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవులపాటి శ్రీను, మాజీ ఎంపిపి ఆళ్ల భాగ్యమ్మ, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి శీతల రోషపతి, ఎస్‌కె.మస్తాన్, ఆళ్ల కోటయ్య, గూడెపు రాములు, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు



మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదం డ రామాలయంలో. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహ నుమా చాలీసా పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, గుడిసేవలు, విశేష అర్చన లు, పూజలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచా ర్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్మిక దేశవ్యాప్త సమ్మెకు అందరూ మద్దతు ఇవ్వండి



హుజూర్ నగర్ టౌన్, జులై 8, ప్రభాతవార్త

:నేడు జరిగే దేశవ్యాప్త కార్మిక వర్గాల సార్వత్రిక సమ్మెకు సకల జనులు మద్దతు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం పట్టణంలోని వివిధ బ్యాంకుల లో సమ్మెకు సహకరించాల ని ప్రచారం నిర్వహించి, వారికి వినతి పత్రం అందించారు. బిజెపి కేంద్రంలో అధికారం లోకి వచ్చిన 11 సంవత్స రాల కాలంలో కార్మిక, కర్షక అణిచివేత వల్ల అనేక సార్లు దేశవ్యాప్త నిరసన సమ్మెలు జరిగాయన్నారు. బిజెపి ప్రభుత్వం రైతాంగాని కి వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. రైతాంగ పోరాటం తో దిగొచ్చిన కేంద్రం చట్టాలు అమలు చేయమని పేర్కొని దొడ్డి దారిన అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నార న్నారు. కార్మికుల హక్కు లను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి యాజమాన్యాలకు కార్మికులు ఊడిగం చేసే విధంగా చట్టాలు మార్చా రన్నారు. కేంద్రం 8 గంటల పని విధా నాన్ని 12 గంటలకు మార్చడం అన్యా యమన్నారు. కార్మికు ల హక్కులను కాలరాసే ఈ జీవో ను వెనక్కి తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం సిఐటి యు జిల్లా ఉపా ధ్యక్షులు శీలం శ్రీను, వట్టెపు సైదులు పట్టణ రైతు సంఘం అధ్యక్షుడు రేపా కుల మురళి, జి ఎం పి ఎస్ జిల్లా ఉపా ధ్యక్షుడు పాశం వెంకట నారాయణ, ప్రజా సంఘాల నాయకులు రేపా కుల వీరస్వామి, పంగా వెంకటి తదిత రులు ఉన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో నమోదు

నేరేడుచర్ల జులై 8 ప్రభాతవార్త

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో నమోదు చేసుకోవాలని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ తెలిపారు, మంగళవారం దిర్శించర్ల. చిల్లె పల్లి గ్రామాలలోని రైతు వేదికల లో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు ఫార్మర్ రిజిస్ట్రీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందడం కొరకు కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు, పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు కూడా నమోదు చేసుకోవాలి అని అన్నారునమోదు చేసుకోవడానికి రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకుని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాం లో సంప్రదించాలని తెలిపారు, ప్రస్తుతానికి పీఎం కిసాన్ పథకం కింద నగదు లబ్ధి పొందడం కొరకు ఫార్మర్ రిజిస్ట్రీతప్పనిసరి కాబట్టి ప్రతి రైతు కూడా నమోదుచేసుకోవాలని అన్నారు. నేరేడుచర్ల మండలంలో గత 45 రోజులుగా గ్రామాల వారిగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## రేవూరులో విద్యార్దులకు స్కూల్ డైరీలు బహుకరణ



మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కోదాడ నవోదయ బుక్‌స్టాల్ మిర్యాల వేణు స్కూల్‌డైరీలను విద్యార్థు లందరికీ బహుకరించారు. ఈ సందర్భంగా దాతను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ప్రధానోపా ధ్యాయులు షేక్ ఫాతిమాబేగం, కోటా నర్సి ంహారాజు, శ్రీరంగరాజు, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, సబిత, రవి, నాగవాసినితోపా టు ఉపాధ్యాయులు, స్కూ ల్ కమిటి సభ్యులు, విద్యార్దులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో తల్లిదండ్రులు సమావేశం

గరిడేపల్లి,జూలై 08, ప్రభాతవార్త

:విద్యాశాఖ ఆదేశానుసారం మండలం లోని గడ్డిపల్లి మోడల్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కొత్త విద్య సంవత్సరాన్ని ఉద్దేశించి మాట్లాడి, ఫిజిక్స్ వాలా ఖాన్ అకాడమీ కి సంబంధించిన వివరాలను డిజిటల్ విద్యా విధానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిగ్రామానికి చెందిన పలువురికి రాష్ట్ర పౌరసరఫరాల భారీ నీటిపారుదల కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి ్మ నరసింహారావు. వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డిలు పంపిణీ చేశారు, చల్లపల్లి గ్రామానికి చెందిన కొండా వినీత 42,500 ,కొండా లింగమ్మ 53000 , సాకి వెంకన్న 60 వేల రూపాయలచెక్కులును అందజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మచ్చ శీను దండ సంజీవరెడ్డి చిల్లే పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొండా వెంకన్న మాతంగి రామయ్య మన్నెపంగా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## 10 న సిపిఎం మండల స్థాయి శిక్షణా తరగతులు

నేరేడుచర్ల జులై 8 ప్రభాతవార్త



ఈనెల 10న సిపిఎం పార్టీ నేరేడుచర్ల మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేరేడుచర్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి సిరికొండ శీను అన్నారు. మంగళవారం పెంచికల్ దిన్న సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పార్టీ చేపట్టే ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు కర్షకులు, రైతు కూలీలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, భవన నిర్మాణ కార్మికులు , అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మ్రి నాగేశ్వరరావు అల్వాల శ్రీధర్ మామిడి నాగ సైదులు కట్ట మధుబాబు బుడిగ ధనుంజయ మచ్చ సోమయ్య సిరికొండ చిన్న శ్రీనివాసుబొప్పన విలోచనారాణి పాలకూరి రాములమ్మ పర్స నబోయిన సైదులుమడుపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బూట్లు బెల్టులు పంపిణీ



నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త

దాచారంలోని అన్నపురెడ్డి వీరారెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకీర్తిశేషులు అన్నపురెడ్డి వీరారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు 20,000 రూపాయల విలువైన బూట్లు, బెల్టు టైలు పంపిణీ చేశారు, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. బాలు ఏ ఏ పీ సీ చైర్మన్ విద్యార్థు ల తల్లిదండ్రులు లక్ష్మారెడ్డికి కుటుంబ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, సురేందర్, కృష్ణవేణి, గోవిందరాజు, ఉమాపతి రెడ్డి, స్రవంతి పద్మజలు పాల్గొన్నారు

## ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలి

మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త

కందిబండ గ్రామంలో మంగళవారం వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటి సోప్‌కిట్స్, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ పనులను ఎంపిడివోఖాజా అజ్గర్‌అలీ ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలునిర్మించాలని ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఇండ్లలో ఉన్న వృధాగా వెళ్లే వర్షపు నీటిని ఇంకుడు గుంతలకు చేరే విధంగా ఏర్పాటు చేయాలని, దీని ద్వారా భూగర్భ జలాలు పెరిగి భూముల్లో, బోరింగ్‌లలో, చెరువులలో నీరు సమృద్ధిగా ఉంటుందన్నారు. తప్పనిసరి గా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామకార్యదర్శి షేక్ రషీద్, ఏపివో కన్నెకంటి శైలజ, ఈసీ అల్లుబెల్లి సం దీప్‌రెడ్డి, అరుణ, పిండిగ గురుస్వామితోపాటు గ్రామ పంచాయితీ, ఉపాధి హామీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# సాదా బైనామాల దరఖాస్తుల పరిస్థితి ఏమిటి?

## కొత్త వ్యాపారానికి తెరలేపిన పైరవీకారులు

*రాజాపేట జూలై 8 ప్రభాతవార్త*

ఈనెల 31వ తేదీలోగా భూభారతి దరఖాస్తుల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని రెవెన్యూ అధికారులు అంతర్గతంగా కలెక్టర్ ఆదేశాలతో డెడ్ లైన్ పెట్టుకుని పని చేస్తుండగా, ఆగస్టు నాటికి 15 భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ చూపుతామని ప్రభుత్వం చెప్పడం తో భూ సమస్యలు ఉన్న రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. జూలై 31వ తేదీ లోగా భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలని లక్ష్యంగా జిల్లా రెవెన్యూ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో భూభారతి గ్రామ సభలలో 318 గ్రామాల నుండి 14915 దరఖాస్తులు వచ్చాయి. 1761 దరఖాస్తులు పూర్తి విచారణ జరగగా 135 దరఖాస్తులు ఆన్లైన్ లో అప్డేట్ అయినట్లు రెవెన్యూ అధికారులు అంటున్నారు. రాజాపేట మండలంలో 1087 దరఖాస్తులు రాగా సాదా బైనామా ద్వారా 406 దరఖాస్తులందగా, 677 దరఖాస్తులకు నోటీసులు జారీ చేస్తున్నట్టు తెలుస్తుంది. మూడు భాగాలుగా దరఖాస్తులను విభజించి ప్రతి ఒక్కరికి నోటీసులు జారీ చేయనున్నారు. నోటీసుల జారీలో పూర్తి వివరాలు స్పష్టంగా తెలుపాలని ఉన్నతాధికారుల సూచనలు ఉన్నట్లు తెలుస్తుంది. పౌతి దరఖాస్తులు ఆర్ ఐ లు గ్రామాలలో విచారణ చేపట్టి పంచనామా రిపోర్టు ఆధారంగా సక్సెషన్ భూభారతిలో పేమెంట్లు చేసి వారసులకు భూమి పట్టా చేసి పరిష్కరించనున్నారు. పిఒటి, సోల్డ్ అవుట్, డి ఎస్ పెండింగ్, ఎక్సస్ ల్యాండ్ కొన్ని అధికారులకు సవాల్ గా మారాయి. డాటా కరెక్షన్, జిఎల్ఎం దరఖాస్తులు కేవైసీ చేయించి పరిష్కరించే పనిలో రెవిన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. నాన్చితే రైతులకు నష్టమే...సాదా బైనామాల దరఖాస్తుదారులు కొత్త ఆందోళనలో పడ్డారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయా?లేవా? పట్టాలు చేయకుంటే నాన్చితే రైతులకు నష్టము జరగనున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న భూ సమస్యలు తీరడం లేదని, ఇప్పుడు కూడా పరిష్కరించకుండా ఉంటే పైరవీకారులు పట్టాలు చేసుకుని సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించకుండా అధికారులను మధ్యపెట్టి కొందరు అడ్డుకునే అవకాశం ఉన్నదని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పైరవీ కారులు సాదాబైనామ కాగితాల మీద కొన్న రైతుల నుంచి కాకుండా మొదటి పట్టాదారులను ప్రలోభాలకు గురిచేసి పట్టాలుగా రిజిస్టర్లు చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కబ్జాలో ఉన్న కొంతమంది సాదా బైనామా రైతులు వెంటనే తమ పేర్లను పట్టాలు చేయాలని లేకుంటే భూములు అన్ని వేరే వారి పేరు మీద పట్టాలుగా మారుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. పలుకుబడి ఉన్న నేతలు ఇలాంటి భూములుకొని కబ్జాలో ఉన్న సాదా బైనామా పట్టాదారులను పొజిషన్ నుంచి లేపేందుకు కొత్త రకం వ్యాపారం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఇలాంటి భూములు తక్కువ ధరలకు కొని వ్యాపారం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్నది. వెంటనే జిల్లా అధికారులు ఆగస్టు 15 లోపు సాదా బైనామాల దరఖాస్తులన్నీ పరిష్కరించాలని సన్న చిన్న కారు రైతులు కోరుతున్నారు.

# రైతుల కోసం బిజెపి నిరసన దీక్ష

*రాజాపేట జూలై 8 ప్రభాతవార్త*



రాజాపేట భారతీయ జనత పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన దీక్ష కార్యక్రమం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద చేపట్టారు , ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ వరంగల్ సభలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అందులో భాగంగా పూర్తి స్థాయిలో రుణమాఫి రెండు లక్షల వరకు చేయాలని, రైతుభరోసా 7500 పంట కాలానికి, అదేవిదంగా కౌలు రైతులకు ఎకరముకు రూ.7500 పంట కాలానికి, అదేవిదంగా పొలంలేని రైతు కూలీలకు రూ. 12000, అన్ని రకాల వడ్లకు (సన్న, దొడ్డు వడ్లకు) క్వింటలుకు 500 రూపాయలు అదనంగా ఇవ్వాలని, మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపాలని,ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన అమలు చేయాలని, కోతలు లేని విద్యుత్ అందించాలని డిమాండ్ చేసారు, అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి తాహసిల్దార్ ఇంద్రకర్ అనిత కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి, దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, గాండ్ల నర్సింగ రావు,పట్టణ అధ్యక్షులు సాధన బోయిన శెంకర్, పట్టణ ప్రభారి బూర్గు శేకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొంగోని నర్సయ్య,కొల్లూరి రమేష్,కాకల్ల నవీన్,బోనాల కర్ణాకర్ ముత్యం రాజు, చిగుళ్ల బీరయ్య,శాపురం శ్రీశైలం, రవికుమార్ గౌడ్, గాదె సాయి బూర్గు వెంకట్, అమర్నాథ్, శ్రీనివాస్, మహిళా నేతలు బూర్గు రాణి, జంగా వెంకట లక్ష్మి, బూర్గు రాణి బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు

# క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

**ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇల్లు బిల్లుల చెల్లింపు..**

**యాదగిరిగుట్టలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*యాదగిరిగుట్ట, జూలై 8 ప్రభాతవార్త*



రెవెన్యూ సదస్సులో, భూభారతి లో వివిధ భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు, భూభారతి లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి , రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీవో తో సమీక్షిస్తూ ఇళ్లు మంజూరి అయి ఇంకా ఇళ్లు మొదలు పెట్టని వారితో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకొని డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి త్వరగా ఇళ్లు మొదలు పెట్టుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పేద వారికి ఇళ్లు కట్టిస్తే దానికి మించినది ఇంకొకటి ఉండదని తదనుగుణంగా ఇళ్లు నిర్మాణ పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం బేస్మెంట్ లెవెల్, పిల్లర్ లెవెల్, స్లాబ్ లెవెల్ పూర్తి అయిన వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

*తుర్కపల్లి, జూలై 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతి నిధి కోట సురేష్, నాయకులు బోయిని మహిపాల్, కూరేళ్ల బాలకృష్ణ, బండారి శ్రీను పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త



## డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత



*ఆలేరు జులై 8 ప్రభాతవార్త*

ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం వయా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని విద్యార్థులకు, మహిళలకు ,ప్రజలకు సౌకర్యార్థం ఆలేరుకు రావడానికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులకు అనుకూలంగా ఉండే సమయానికి బస్సు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్, బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు కిషోర్ ,నాయకులు సుదగాని నందు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాద్ టు పథకంలో చేర్చండి

*ఆలేరు జులై 8 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో విరాజిల్లుతున్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాదు టు పథకంలో చేర్చాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.చాళుక్యుల కాలం నాటిది కావడంతో ప్రాచీన శిల్పకళా సంపదను కలిగి ఉన్న ఈ ఆలయం, కాకతీయుల కాలంలో మరింత విస్తరించి, ప్రస్తుతం లక్షలాది భక్తులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పక్కనే ఉన్న 2000 సంవత్సరాల జైన మందిరంతో ఈ ప్రదేశం బహుళ మతాలకు సంబంధించిన యాత్రా క్షేత్రం గా అభివృద్ధి చెందుతోంది.జాతీయ రహదారి 163కు సమీపంలో ఉండటంతో, ఈ ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చడం వల్ల పర్యాటక వసతులు, శిల్పాల పరిరక్షణ, సౌందర్యీకరణ, డిజిటల్ మ్యూజియం అభివృద్ధి వంటి అంశాలకు నిధులు లభించనున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనను ఆమోదిస్తూ సంబంధిత శాఖలకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలి పారు

## మంత్రి వివేక్ వెంకటస్వామికి సత్కారం

*రాజపేట జూలై 8 ప్రభాతవా ర్త*



వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి వచ్చిన సందర్భంలో ఆదివారం ఆయనను రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ మర్యాద పూర్వకంగా రాజ్ భవన్ లోని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేణుక, కరాటే బాలు, నక్కిర్త కనకరాజు, పాండవుల బసవరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో మెహందీ ఉత్సవం

*రాజపేట, జూలై 8 ప్రభాతవార్త*



రాజపేట లోని అంగన్వాడి కేంద్రం 1 లో మంగళవారం గోరింటాకు ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేపాక భాగ్యలక్ష్మి పిల్లలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. గోరింటాకు పెట్టుకున్నారు. గోరింటాకు విశిష్టతను పిల్లలకి భాగ్యలక్ష్మి వివరించారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

*తిరుమలగిరి జూలై 8 ప్రభాతవార్త*



పట్టణంలో జూలై 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్పి నరసింహా తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, డబుల్ బారికేడ్లు నిర్మించాలని తెలిపారు. విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు వెడల్పుగా చేయాలని తెలిపారు. ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు లోపలకు, బయటకు వెళ్ళెల తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్, సభవేదిక వద్ద అర్డిఓ ఇంచార్జిలను నియమించాలని విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బారికెట్స్ ఆర్ అండ్ బి అధికారులు పకడ్బందీగా వేయాలన్నారు.

# ఆర్ధికంగా ముందుకు ఎదగాలి


*తిరుమలగిరి జూలై 8 ప్ర భాతవార్త*



తిరుమలగిరి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మండల సమాఖ్య సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షురాలు టి . కవిత, కార్యదర్శి రమ్య, కోశాధికారి మామిడిలక్ష్మి ్ౖమ,త కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు .నూతనంగా ఏర్పడిన సంఘం గ్రూపులలో కొత్త సభ్యులను చేర్పించాలని ప్రతి ఇంటి నుండి మహిళ సంఘ సభ్యురాలుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు 15 ఏళ్ల నుండి 18 సంవత్సరాలు నిండిన కిషోర్ బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. 60 సరౌ నిండిన వారిని కూడ సభ్యులుగా తీసుకోవాలని, సంఘాలకు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా బలపడేలా చూడాలని తెలిపారు ఎస్ హెచ్ జి సభ్యురాలు అందరూ ఫైనాన్షియల్ ఇంక్లైజేషన్లోన్స్ తీసుకొని మళ్లీ తిరిగి సక్రమంగా కట్టే విధంగా చూడాలని అలాగే తీసుకున్న లోన్లతో వినూత్నంగా ఆలోచించి మంచి లాభదాయక ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు సంఘాలలోని నాయకురాలు తప్పకుండా బాధ్యతలు కలిగి ఉండాలని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి నిరుపేద మహిళను కోటీశ్వరాలిగా తీర్చిదిద్దుకోవాలని ఆయన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,డి ఆర్ డి ఓ అప్పారావు, ఆర్డిఓ వేణు మాధవరావు ,ఎమ్మార్వో హరి ప్రసాద్ ,ఎంపీడీవో లాజర్, ఏపియమ్ మధు, సిసి విజయలక్ష్మి ్ౖమ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

*తుంగతుర్తి . జులై 8ప్ర భాతవార్త*



ఈనెల 14 నుంచి చేపట్టనున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని టీవీఏసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిగుంపుల యాకయ్య, సబ్ డివిజన్ అధ్యక్షుడు అండెం రమేష్ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో సమ్మె గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ ఒకే వ్యవస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని, స్టాడింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వానికి కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ అని ఓ ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచి పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ లతో సంబంధం లేకుండా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నీలం సైదులు, సోషల్ మీడియా ఇంఛార్జ్ కొమ్ము లింగమూర్తి, మల్లేష్, వెంకన్న, జి.వెంకన్న, ఎల్లయ్య, ధనమ్మ, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో ఐదు వేల మంది కార్మికులు లేబర్ కోడులను నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు

*సూర్యాపేట టౌన్, జూలై 08, ప్రభాతవార్త:*



శ్రమ శక్తినీ దోసి కార్పోరేట్ కంపెనీలకు అధిక లాభాలు కట్టబెట్టాలని ఉద్యేశ్యం తో మోదీ సర్కారు నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని, మోదీ సర్కారు కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడులనునిరసిస్తూ జులై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే గ్రామ, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో ఐదు అంచెల్లలో సమ్మె ప్రిపరేషన్ సమావేశాలు జరిగాయని సిటీఐయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారుఒక ప్రక్క లేబర్ కోడులకు వ్యతిరేకంగా సమ్మెలోకి వెళ్తుంటే పుండు మీద కారం చల్లిన చందంగా గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, నేడు తెలంగాణ ప్రభుత్వం కూడ 10 గంటలు కార్మికులు పని చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం బూర్జువా పార్టీల ఆలోచనలు అన్నీ ఒక్కటీనే అనటానికి ఇంతకన్నా సాక్ష ్యం ఏమి ఉంటుందని నెమ్మాది తెలియ జేశారు..మేడే పోరాట విప్లవ స్ఫూర్తిని మంట కలిపే పాలకుల కార్పొరేట్ అనుకూల లేబర్ కోడులను వ్యతిరేకంగా అంటే మేడే స్ఫూర్తితో నిరవధిక ఉద్యమాలు నిర్వహిస్తామని నెమ్మాది హెచ్చరించారు జిల్లాలో 23 మండలాలు, ఐదు మున్సి పాలిటీలు, 486 గ్రామ పంచాయతీ లలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు హమాలీ, మున్సిపల్, ఆశా, అంగడి వాడి, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ వర్కర్స్, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, బ్యాంక్, ఇన్సూరెన్స్, సిమెంట్స్ పరిశ్రమ కార్మికులు పాల్గొంటారు అని ఆయన అన్నారు...

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరుకృషి చేయాలి

*తుంగతుర్తి . జులై 8. ప్రభాతవాక్షయ*

మంగళవారం మండల పరిధిలోని కొట్టిపర్తి గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. నిక్షయ్ శివిర్ 2.0 క్యాంపు ద్వారా గ్రామంలో 60 మందికి నుంచి స్ఫుటం నమూనాలను సేకరించి సిబిఎన్ ఏఏటి ల్యాబ్ కు పంపించామని తెలిపారు. అలాగే 60 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు తాడూరి వెంకన్న, రవికుమార్, డి ఆర్ టి బి కోఆర్డినేటర్ ప్రసాద్ , డిఇఓ మాధవరెడ్డి , కిరణ్ కుమార్ ,వైద్య సిబ్బంది గాజుల సోమన్న, యాదగిరి ,నరసింహా చారి ,ఏఎన్ఎం స్వాతి ,ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్ ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా శీతల పండుగ

*తిరుమలగిరి జూలై 8 ప్రభాతవార్త.*



్ర తిరుమలగిరి మండలంలోని ఈదుల పతండ వద్ద బంజారాల ఆరాధ్య దైవం అయినా శీతల దీవిని ఘనంగా ఆరాధించి శీతల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సీతలా పండుగ వర్షాలు రావాలని, పంటలు మంచి పండ్డలని, అందరు ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని ప్రకృతిని పూజించే ఒక మంచి సంప్రదాయం ఈ సీతలా పండగ.. బంజారా లు తెలిపారు అనంతరం బంజారా మిత్రులకు సోదరులకు సీతలా పండుగ శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా కుమార్, భూక్యా భోజ్య, భూక్యా వినోద్, భూక్యా శంకర్, గుగులోత్ కాంతమ్మ, భూక్యా రవి, గుగులోత్ కళ్యాణ్ బంజారా మహిళలు తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

*తుంగతుర్తి. జులై 8. ప్రభాతవార్త.*



2022 సంవత్సరం నుంచి 2025 వరకు కుటుంబ పెద్ద భర్త లేదా భార్య మరణించిన ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందుటకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం నకు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఎన్ఎఫ్బిఎస్ ద్వారా ఆ కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు, కుల సర్టిఫికెట్, ఆదాయం రూ. 2లక్షల లోపు, ఆధార్ జిరాక్స్, రేషన్ కార్డు, డెత్ సర్టిఫికెట్, లాయర్ అఫిడవిటి బండ్ పేపర్ ధ్రువీకరణ పత్రాలను తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటాం

*మద్దిరాల/ జూలై 8: ప్రభాత వార్త*

: సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటామని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు తోనుకునూరి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి చెట్ల పైనుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన 5లక్షల ఎక్స్ షియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్ గౌడ కులస్తుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ షియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు అందివ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జూలై 14 తేదీన జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐదు లక్షల ఇవ్వాలని ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు రేసు వెంకన్న గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు గుండ్ల నాగేందర్ గౌడ్, మద్దెల శ్రీను గౌడ్, ఆకుల రమేష్ గౌడ్, గుండ్ల లింగన్న గౌడ్, సిలివేరీ సతీష్ గౌడ్, పోలగాని మురళీ గౌడ్, సిలివేరీ లింగరాజు గౌడ్, మద్దెల మహేష్ గౌడ్, తోట్ల లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ రైతులకు న్యాయం చేయాలి

నారాయణపురం, జులై 8 (ప్రభాతవార్త



మండలం లోని రాచకొండ లోని సరేనేం.273 లో సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న పటేల్ చెర్వు తండా, ఐదు దోనలతం డ,కడిలబాయితండా గిరిజనులకు రైతు భరోసా డబ్బులు అంద చేయాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్, మెగవత్ లక్ష్మణ్ నాయక్, కావాలి బుగ్గ రాములు, రైతులు మేగవత్ రవి నాయక్, మేఘవత్ జుల నాయక్, మెగవాత్ నరేందర్ నాయక్, మేఘావత్ శ్రీధర్ నాయక్, మోతీరాం నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి ఖయ్యూం, బోయ రామచందర్, నల్ల నరసింహ, సుర్వి నరసింహ, ఆవుల యేసు యాదవ్, కంచర్ల జంగయ్య, మహమ్మద్ చాంద్ పాషా, ముత్యాల గణేష్ కుమార్, ప్రభాకర్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడి హేయమైనచర్య

సూర్యాపేట టౌన్, జులై 08, (ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు తెచ్చే విధంగా కృషి చేస్తే , బిఆర్ఎస్ నాయకులు మాత్రం తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకొని ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నాయకులు జైలుకు పోవడానికి సిద్దంగా ఉండండి, ఎందుకంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ ట్యాంపిగ్, కాంగ్రెస్ ప్రభుత్వంపైఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులవి టీవీలలో ఐదు నిమిషాలు కూడా వార్తలు రానిచ్చేవారు కాదని అన్నారు. ఇటీవల కాలంలో కేటీఆర్ భాష అనైతికంగా ప్రజలు జీర్ణించుకునే విధంగా లేకుండా ఉన్నదని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని లూటి చేసి ఫామ్ హౌస్ లు నిర్మించుకున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని అన్నారు. మీడియా మీద దాడి చేస్తే టీ న్యూస్ కార్యాలయం పై దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్నది దాన్ని దెబ్బతీయాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.పోయి చర్చకు రా అంటున్నాడు. ముఖ్యమంత్రి స్థాయి కేటీఆర్ తో చర్చించే స్థాయి కాదని దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ తండు శ్రీనివాస్ గౌడ్, వెలుగు వెంకన్న, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ముదిరెడ్డి రమణారెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, కుంచం అంజయ్య , వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని చౌటుప్పల్ మండల ప్రత్యేక అధికారి పి రవీందర్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఇంద్రమ్మ ఇండ్లు పై సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర రిపోర్టులు పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో బిల్లుల చెల్లింపుల పట్ల లబ్దిదారులకు పూర్తి అవగాహన కలిగించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్, మండల పంచాయతీ అధికారి ఊట్కూరి అంజిరెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలి

బీబీనగర్, జూలై 8 (ప్రభాతవార్త



: విపత్తులు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని భారత ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విపత్తు నిర్వహణ సెల్, రిటైర్డ్!! ఎయిర్ వైస్ మార్షల్ ప్రొఫెసర్ డాక్టర్ తన్మోయ్ రాయ్ అన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ !!కు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విపత్తు నిర్వహణ నుండి నెండు బిహెచ్ఐఎస్ఎం( భారత్ హెల్త్!! ఇనిషియేటివ్ ఫర్ సహయోగ్, హిత మైత్రి ) క్యూబ్‌లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని బిహెచ్ఐఎస్ఎం క్యూబ్ల నిర్వహణపై విద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విపత్తుల సమయంలో జిల్లా పరిపాలన అధికారుల సమన్వయంతో ఈ క్యూబ్‌లను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్ రావు, డీన్ రీసెర్చ్!! డాక్టర్ సంగీతసంపత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, భీమ్స్!! క్యూబ్స్ నోడల్ అధికారి డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, అదనపు నోడల్ అధికారి డాక్టర్ సిద్ధార్థరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రత తోటే సంపూర్ణ ఆరోగ్యం

### మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడి

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తెలిపారు. పురపాలక సంఘం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హోమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని సూచన చేయడం, ప్లాస్టిక్ ను వాడకూడదని వార్డు ప్రజలకు వివరించారు. అందరిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి లు, సిబ్బంది పాల్గొన్నారు.వార్డులలో ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన కమిషనర్ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేయాల్సినవారు తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని, ఆర్థికపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్లకు అవకాశం ఇస్తారని, 1వ, 2వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో కలిసి మాట్లాడటం, వారికి తగిన సూచనలు చేస్తూ, ఇంటి నిర్మాణ పురోగతిని సంబంధిత వార్డ్ ఆఫీసర్ తో కలిసి పరిశీలించారు. అదే విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట రామిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రతి వార్డ్ ఆఫీసర్ తో వార్డుల వారిగా పురోగతిని కోరుతూ వారికి ఇచ్చిన ఇండ్లను పూర్తిచేయాలని తగు సూచనలు, సలహాలు చేస్తూ నూరు శాతం నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, వార్డుఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.







## యూరియా నిల్వలు తనిఖీ

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త



సింగిల్ విండో లో యూరియా, ఇతర ఫెర్టిలైజర్స్ స్టాకును మంగళవారం ఏడిఏ వెంకటేశ్వర్ రావు, చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపులో స్టాకు నిల్వ, ధరల పట్టిక బోర్డు, ఇతర ధ్రువీకరణ పత్రాలు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. చౌటుప్పల్ మండలంలోని రైతులకు సరిపోయేంత యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, యూరియాని సింగిల్ విండో సొసైటీలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఈ సీజన్ కి సంబంధించి అవసరం మేరకే యూరియాను వాడుకోవాలని సూచించారు. రైతులు ఫర్టిలైజర్ కొనేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్ వెంట తీసుకురావాలని కోరారు. సీఈఓ రమేష్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 10న నామినేషన్ల స్వీకరణ

మిర్యాలగూడ. జులై 8 (ప్రభాతవార్త

: విశ్వబ్రాహ్మణ పట్టణ నూతన కార్యవర్గం ఏర్పాటు కొరకు ఈనెల 10న మండలంలోని వెంకటాద్రిపాలెం శివారులో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ సన్నిధిలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని పట్టణ విశ్వబ్రాహ్మణ ఎన్నికల ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు అన్న భీమోజు నాగార్జున చారి, ఇనుగుర్తి గో వర్ధనాచారి, పోలోజు శ్రీనివాస్, శిరసనగండ్ల ఈశ్వర చారి, అనుముల దుర్గాప్రసాదులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆదేశాల మేరకు పట్టణ నూతన కార్యవర్గాన్ని పారదర్శకంగా ఎన్నుకునేందుకు నిర్ణీత షెడ్యూల్ ను ప్రకటించినట్లు తెలిపారు. 11న నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలన ఈనెల 13న ఎన్నికలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. కార్యవర్గంలో వివిధ పదవులకు నామినేషన్ లు సభ్యులు నిర్ణీత రుసుము చెల్లించాలన్నారు. ఈనెల 10 నా గురు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు గుడి ప్రాంగణంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించబడుతుంద న్నారు.

# ఇండ్ల స్కీమ్ లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

*రామన్నపేట, జూలై 8 ప్రభాతవార్త*

మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, మీరు ఏ గ్రామంలోకి వెళ్లినా 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు ప్రజలు



నమ్మరని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిన జనహృదయనేత

*బీబీనగర్, జూలై 8 ప్రభాతవార్త:*

దివంగత మహానేత ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు కావలసిన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి,



మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, దండెం ప్రభాకర్, రాములు నాయక్, కొలను నిఖిల్ రెడ్డి, దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలి

*బీబీనగర్, జులై 8 ప్రభాతవార్త:*



మహిళలు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మహిళా సమస్య భవనంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 18 రకాల కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళా సమైక్య సభ్యులందరూ గ్రామంలో ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తోటి మహిళలకు విరివిగా వివరించి ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. మహిళా సమైక్య సభ్యులందరూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సదుపాయాలను విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం, ఎగ్ బిర్యానీ ఇస్తున్నారా లేదా చూడాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిందా లేదా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయానికి వీధులకు హాజరై ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి సమయానికి రాని వారికి సాధారణ సెలవు చేయాలని సమంత డాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఏపిఎం లు, సీసీఓలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*బీబీనగర్, జులై 8 ప్రభాతవార్త:*




విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత అన్నారు. మండలంలోని గూడూరు పరిధిలోగల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు సూచనల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధ చట్టాలు, ఫోక్సో చట్టాలు, విద్యా హక్కు చట్టం,మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు, సైబర్ నేరాలు శిక్షలు పర్యావరణ పరిరక్షణ చట్టం, న్యాయ సేవ అధికార సంస్థ చట్టం, న్యాయ సహాయము, కావాల్సిన అర్హతలు, టోల్ ఫ్రీ నెంబర్ 1098, 15100 అంశాలపై అవగాహన కల్పించారు. బాల సంరక్షణ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ జువెనైల్ జస్టిస్ చట్టం, బాలల సంరక్షణకై సమితి అందిస్తున్న సేవలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యుఎస్ పి ఎస్ సి సంఘీభావ ర్యాలీ

*భువనగిరి రూరల్ జూలై 8 ప్రభాతవార్త*




:నేడు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక,రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, పెంచిన పది గంటల సంఖ్యలను తగ్గించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో యూఎస్పిసి నాయకులు ముక్కెర్ల యాదయ్య , లక్ష్మీ ృనరసింహారెడ్డి , మెతుకు సైదులు, మైలారం సత్తయ్య , సిల్వేరు మహేష్, నర్సి రెడ్డి , పొన్నాల సత్తయ్య , గితిశిళిశితి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు , కరుణాకర్ , బాలయ్య మల్లేశం, శ్రీహరి , కృష్ణారెడ్డి , హరి శంకర్, జంగారెడ్డి , రమేష్ , వెంకటేష్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, దశరథ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

*రామన్నపేట, జూలై 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్ ,వనం చంద్రశేఖర్, జిల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్ ,మొహమ్మ ద్ బషీర్ దౌల, గురుకుశివ, ఆముద లక్ష్మణ్, లెంకల ప్రవీణ్ ,చొల్లేటి పాండు రంగాచారి ,కొమ్ము శేఖర్ ,గొలుసుల ప్రసాద్, మినముల సందీప్ ,దుర్యోధన్ ,నోముల చిరంజీవి మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ అజార్, ఇనాయ తుల బేగ్ , మేడి శంకర్, గుంటి శ్రీనివాస్ ,అక్కినేని రవీందర్ ,గరిసె రవి పాల్గొన్నారు

## అంబేద్కర్ యూనివర్సిటీ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్

*భువనగిరి, జులై 7 ప్రభాతవార్త*

: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202526 సంవత్సరానికి డిగ్రీ కోర్సుల ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆగస్టు 13 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే డిగ్రీ సెకండ్ ఇయర్ , థర్డ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఆగస్టు 13 వరకు చివరి అవకాశం ఉందని ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ ఇంచార్జీ బొజ్జ బాలయ్య సెల్ నంబర్ 9000 590545 ను సంప్రదించాలని ఆయన అన్నారు.

## తుంగతుర్తి సంత వేలం 5.50 లక్షలు



తుంగతుర్తి. జులై 8. ప్రభాతవార్త గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహించే సంతకు మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలో తహసిల్దార్ దయానందం వేలంపాట నిర్వహించారు. ఈ వేళలో రూ.5.50లక్షలకు తుంగతుర్తికి చెందిన పెండెం వెంకన్న దక్కించుకున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే సంతకు వేలం పాటను మూడుసార్లు నిర్వహించిన వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకపోవడంతో వాయిదా పడగా మంగళవారం రూ.5.50 లక్షలకు పాట పాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**





*మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఫోటో గ్రాఫర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక క్లియోస్పోర్ట్స్ లోఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్, క్యారమ్, బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడా పోటీలను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మిర్యాలగూడడిఎస్పి కె.రాజశేఖర్‌రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభనువెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఫోటో గ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మగ్రి ఇలియాస్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడుచక్రీ, కోశాధికారి నాగార్జున, లక్ష్మణ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు తిరుమలగిరి కృష్ణ, జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి,కోశాధికారిభాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, అభినవ్, కొత్తపల్లి సైదులు, సిపాయినాయక్, కనకారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల వేగం పెంచాలి

*బీబీనగర్, జూలై 8 ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ఉన్నారు. మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షి స్తూ నిర్మాణాలు గడువులోపు పూర్తయ్యేలా లబ్ధిదారులను అప్రమత్తం చేయాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శాకాల ప్రకారం నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ గీత, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత

**డీఈ సత్యరావు,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్**

*. సూర్యాపేట జూలై 08 ప్రభాతవార్త:*




100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం పట్టణంలోని 33వ వార్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలతో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విస్తరించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలలో నీరు నిలిచేలా ఉంచకూడదని తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యాపార ప్రదేశాల్లో చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కోరారు. అలాగే వీధుల్లో సంచరించే కుక్కలకు బెల్టులు వేసి, టీకాలు వేయించాలన్నారు. శిధిల భవనాల్లో నివసించొద్దని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పౌరులు పరిశుభ్రతను అలవర్చుకుంటేనే అనారోగ్య సమస్యలు దరిచేరవని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగుల వాసు, మీలా వంశీ, టిఎంసీ శ్వేత, శివ, మనోజ్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

*మాడుగులపల్లి, జులై 08ప్రభాతవార్త*





కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, స్నాక్స్, వంటగది శుభ్రత, విద్యార్థుల హాస్టల్ గదుల శుభ్రత పై, తరగతి గదుల నిర్వహణ పై, జిల్లా డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడు తు, ప్రభుత్వం పేదవిద్యార్థుల కోసం, మధ్యలో చదుమానేసి తిరిగి చదువును కొనసాగించాలనే ఉదేశ్యం తో, బాలికల విద్య కోసం ప్రత్యేకంగా నిర్వాంచ బడుతున్న, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో చదువుతున్న వారికి ఎలాంటి, అసౌకర్యాలు లేకుండా, నాన్యమైన విద్యను అందించాలని, భోజనం విషయం లో, కిచెన్, హాస్టల్ గదుల శుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థుల నుండి ఎలాంటి కంప్లైంట్ రాకుండ చుకోవాలని త్వరలో మండల కేంద్రంలోని భవన నిర్మాణ పనులు పూర్తవ్వగానే అందులోకి మార్చడం జరుగుతుందని మాట్లాడారు. వారివెంట మండల విద్యాధికారి సి ఎచ్ వెంకటమ్మ, కేజిబివి ఎస్ ఓ సునీత, ఎమ్ పిడీఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు

# ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ

**డిప్యూటీ కలెక్టర్**



*సంస్థాన్ నారాయణపురం, జూలై 8 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇది నిరంతర ప్రక్రియని డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి జయ శ్రీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద 24, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం కింద 450 ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే 389 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్కో ఇంటి లబ్ధిదారునికి 10 నుంచి 12 ట్రాక్టర్ల ఇసుకను మునుగోడు వారి నుంచి తెచ్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ట్రాన్స్పోర్ట్ ఖర్చు కింద 3500 ఒక ట్రాక్టర్ కి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులకు మహిళా సంఘం సభ్యులు ఉంటే రూ.50 వేల నుంచి1లక్ష వరకు బ్యాంకు, శ్రీనిధి సిఐఎఫ్, అంతర్గత రుణాలు ఇప్పించేందుకు ఖిసెర్ఫ్‌ఖిచొరవ తీసుకుంటుందన్నారు. మరో రెండు వారాల తరువాత నిర్మాణాలు ప్రారంభించి లబ్ధి దారుల పేర్లు తొలగించ బడుతాయన్నారు. ఈమే వెంట ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, ఏపీఎం జి. యాదయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

## జీవోనెంబర్ 282 ను రద్దు చేయాలి

**సిఐటీయూ జిల్లా కార్యదర్శి రొండి శ్రీనివాస్**

*మాడుగులపల్లి, జూలై 08ప్రభాత వార్త*

మండల కేంద్రంలో సిఐటియు రైతు సంఘం డివైఎఫ్ఐ, గీత కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవా్యప్తంగా బిజెపి ప్రభుత్వం కార్మికుల పనిగంటలు పెంచుతూ తీసు కొచ్చిన టువంటి 282 జీవోను రద్దు చేయాలని కోరుతూ జీవో ప్రతులను కాల్చి వేయడం జరిగిందని ,కార్మికుల 8 గంటల పని విధానం కోసం ఎన్నో పోరాటాలు చేసి 8 గంటల పని విధానం తీసుకురావడం జరిగిందని, కాని బీజేపీ ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేస్తూ, పని విధానాన్ని పది గంటలకు పెంచిందని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల నోటిలో మట్టి కొడుతుంది, కావున దేశవ్యాప్త బుధవారం జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతుగ, మండల కేంద్ర లో జరిగే ర్యాలీకి, ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడి టీచర్లు, వివోఏలు, అసంఘటిత రంగ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని, ర్యాలీని విజయవంతం చేయాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి రొండి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో హమాలి సంఘం మండల నాయకులు యాదయ్య, రాజు బాలయ్య, వెంకన్న ఉన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ధర్నా

*గుండాల, జులై 8 ప్రభాతవార్త :*



పెండింగ్ లోని రైతు భరోసా నిధులతో పాటు రుణమాఫీ నిధులను తక్షణమే విడుదల విడుదల చేయాలని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రెండు లక్షల వరకు రుణమాఫీ చేసినామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేసుకుంటుందో తప్ప ఆచరణలో మాత్రం అనేకమందికి 50 వేల లోపు రుణాలు మాఫీ గాని అనేకమంది ఉన్నారని ఆయన ఆరోపించారు. .ఈ సందర్భంగా ఎమ్మార్వో హరికృష్ణ కు రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, బుక్క చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చేడ నాగయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివేక్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శులు నిమ్మల అవినాష్ రెడ్డి, ,గంగాపురం రమేష్, బీజేవైఎం మాజీ జనరల్ సెక్రటరీ గొల్లపల్లి సురేష్, అంబాల శక్తి కేంద్ర ఇంచార్జ్ కిషోర్, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నల్ల నరేష్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు మాజీ జక్కుల రామచంద్రు, సీనియర్ నాయకులు యమ గాని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# )ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి

హుజూర్ నగర్ టౌన్, జూలై 8, ప్రభాతవార్త

: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రైతు బాంధవుడు మహానేత దివంగ త వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు హుజూర్నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యం ఇందిరా భవన్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దివంగత వైయస్ రాజశే ఖర్ రెడ్డి చిత్రపటానికి, విగ్రహాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ నాడు ఆంధ్ర రాష్ట్రాన్ని ఎన్నో సంక్షేమ పథకా లైన 108, ఆరోగ్యశ్రీ రైతురుణ మాఫీ వంటి పథకాల ను అమలు చేసి అభి వృద్ధి లోకి తీసుకువెళ్లిన గొప్ప నేత వైయస్సార్



అన్నారు. రైతు బంధువు గా, పేద వర్గాల ఆశా జ్యోతి గా చిరస్మ రణీయుడు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నా రు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం వైఎస్సా ర్ ఆశయాలను కొనసా గిస్తూ తెలంగాణ రాష్ట్రా న్ని అభివృద్ధి చేస్తుందన్నా రు. ఈ కార్యక్రమం లో, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు అజీజ్ పాషా, మన్సూర్ అలీ, సైదా మేస్త్రి వల్లభుదాసు కృష్ణ గౌడ్, కోడి ఉపేందర్ యాదవ్, కోలపూ డి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు, ముషం సత్యనా రాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్లచెరువు ముక్కంటి, పాశం రామరాజు, గంజి శివ, గొట్టే ముక్కల రాము లు, తేజావత్ రాజా నాయక్, ఐల వెంకన్నగౌడ్, తేజావత్ సైదులు నాయక్, రవి నాయక్, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల వీరయ్య, దేవరం అనిత రెడ్డి, కంకణాల పుల్ల య్య కొత్తూరు క్రాంతి, షేక్ అనీఫ్ పోతుల జ్ఞానయ్య, కస్తాల దిల్, కస్తాల సైదులు, రెడపంగు రాము కస్తాల రవీందర్, పాశం కోటమ్మ, బొడ్డు గోవిం దరావు, రజాక్ బాబా, జక్కుల సుజా త, తోట ఎల్లయ్య, సోము శ్రీనివాస రెడ్డి, శీలం సైదులు, ఆటో రాము, రాము,వినయ్ హనుమంతు, పాల్గొన్నారు

## ఓటర్ నమోదు మార్పులు చేర్పుల విషయంలో పూర్తి అవగాహన ఉండాలి : జెసి

యాదగిరిగుట్ట, జూలై 8 ప్రభాతవార్త

కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వారిని తొలగించుట పట్ల బూత్ లెవెల్ ఆఫీసర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలాల్లోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఫారం 6, 7,8 ఫారం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు.



ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. షిఫ్టింగ్, పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు.అనంతరం యాదగిరిగుట్ట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధ్యాహ్నం భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని వార్డెన్, సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదనపు కలెక్టర్ అన్నారు.తదుపరి అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం రోజు రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుంటూ జ్ఞాపకశక్తిని పెంచుకొని మంచిగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అదరపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## శాశ్వత నిత్య ప్రసాద వితరణకు లక్ష రూపాయలు అందజేత

యాదగిరిగుట్ట, జూలై 8 ప్రభాతవా ర్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి భక్తులకు శాశ్వత నిత్య ప్రసాద వితరణ కోసం ప్రతినెల లక్ష రూపాయలు ప్రకటించిన కమిషనర్ ఆలయ ఈవో వెంకట్రావు జూలై మాసం లక్ష రూపాయలను మంగళవారం అందజేశారు. భక్తుల సౌకర్యార్థము శ్రీ స్వామి వారి దర్శనార్థము విచ్చేయు భక్తులకు గత నెల 14వ తేదీ నుండి శనివారము మినహా మిగతా రోజులలో ( ఆదివారం నుండి శుక్రవారం వరకు )పులిహోర ప్రసాదము, శనివారము రోజున లడ్డు నిరంతరముగా ప్రసాదము వితరణ



పథకము ప్రారంభించి ఉండగా, ఆ సందర్భంగా తను సర్వీసులో ఉన్నంత కాలము ఇట్టి స్కీమ్ నకు ప్రతి నెల తన వేతనము నుండి లక్ష రూపాయలు చెల్లించగలనని ప్రకటించి విధముగానే విరాళము అందజేశారు.గతములో 15వ తేదీన మూడు లక్షలు ప్రస్తుతం లక్ష మొత్తం నాలుగు లక్షలు విరాళము విరాళము ఈవో అందజేశారు.కాగా ఇట్టి స్కీమ్ వల్ల దర్శనం అనంతరము భక్తులు ఉచిత ప్రసాదం స్వీకరిస్తూ హర్షం వ్యక్తం చేసారు.దాతలు తమ నచ్చిన రోజులలో, నచ్చిన తిథిలలో లేదా ప్రతి నిత్యము వారి పేరున ప్రసాద వితరణ కొరకై అవకాశాన్ని భట్టి విరాళములు సమర్పించి శ్రీ. స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు కోరారు.

## భద్రాచలం ఈ. ఓ. పై దాడిని ఖండించిన యాదగిరి గుట్ట దేవస్థానం ఉద్యోగులు

యాదగిరిగుట్ట జూలై 8 ప్రభాతవార్త

భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన పురుషోత్తపట్నం గ్రామంలో ని భూములు పరిరక్షి ంచేందుకు వెళ్లిన ఈవో రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై దాడులు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ అట్టి దాడులను యాదగిరిగుట్ట దేవస్థానం ఆలయ ఉద్యోగుల యూనియన్ తరపున మంగళవారం సాయంత్రం తీవ్రంగా ఖండించారు.భద్రాచలం దేవస్థానమునకు చెందిన



విషయం లో ప్రభుత్వం చొరవ తీసుకుని ఆలయ భూములు కాపాడుకొనుట కోసం ఉద్యోగులకు తోడ్పాటు అందించా లని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధాన దేవాలయాల జేఏసీ చైర్మన్ రమేష్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది కార్యనిర్వహణాధికారి పై దాడికి కారణమైన వారిని చట్ట పరంగా శిక్షి ంచాలని, ఇట్టి బాబు, ఏఈఓలు, పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది, ఇతర మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు

## 14 న సూర్యా పేట లో ఆసరా చేయూత పెన్షనర్ల మహా సభ ను జయప్రదం చేయాలి



హుజూర్నగర్ టౌన్, జూలై 8, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రం సూర్యాపేటలో ఈ నెల 14 న జరిగే ఆసరా పింఛన్ల లబ్ధిదారు ల సమావేశం సభ ను జయప్రదం చేయాలని వికలాంగుల పోరాట సమి తి నాయకులు అన్నారు.మంగళవా రం హుజూర్ నగర్ పట్టణం లో జరి గిన వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశం లో పలువురు వి హెచ్ పిఎ స్ నాయకులు మాట్లాడు తూ ఈ నెల 14వ న పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆసరా పెన్షన్లు తీసుకునే వృద్దులు, వికలాంగులు వితంతువు లు, ఒంటరి మహిళలు అందరూ ఈ మహాసభ లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వృద్దులకు రూ 4 వేల రూపా యలు అలాగే వికలాంగులకు 6 వేల రూపాయలు పెన్షన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 14 న సభలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తో పాటు పలువురు నాయ కులు మేధావులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పింఛన్ పెంపు పై మాట్లా డి డిమాండ్ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నాయకులు పొనుగుపాటి లక్ష్మ ణరావు, కాలం శ్రీనివాసరావు, ఇందిరాల పిచ్చయ్య, రూపారా ణి, తారాబి బ్రహ్మం, నాగిరెడ్డి తదితర విక లాంగులు పాల్గొ న్నారు.

## మృతుల కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి ,జూలై 8 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య, తలారి ఎల్లమ్మ లు ఇటీవల మరణించడంతో ఈ రెండు కుటుంబాలకు చెరో 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బోయిని మహిపాల్, కూరేళ్ల బాలకృష్ణ, బండారి శ్రీను ,నాగపురి రాంబాబు, పాల్గొన్నారు

## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి విశేష పూజలు

యాదగిరిగుట్ట, జూలై 8 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే చౌకబారు విమర్శలను మానుకోవాలి

**అనంతగిరి జులై 08 ప్రభాత వార్త:**

చౌకబారు విమర్శలను మాజీ ఎమ్మెల్యే మానుకోవాలనీ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ అభివృద్ధిని ఓర్వలేక చౌకబారు విమర్శలను చేయడం మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు తగదని అన్నారు.కోదాడ గంజాయి అడ్డాగా మారింది అంటూ మల్లయ్య యాదవ్ చేసిన విమర్శలను ఆయన ఖండించారు.గడిచిన ఏడాదిన్నర కాలంగా అక్రమ గంజాయిపై పోలీస్ అధికారులతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అనేకమంది గంజాయి అక్రమంగా అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసిన సంఘటనలు మీ దృష్టికి రాలేదని విమర్శించారు.కోదాడ నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని గత పాలకుల మాదిరిగా అవినీతిమయంగా మారలేదని గుర్తు



చేశారు.నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో టోకెన్ల రూపంలో మట్టి దందా ఇసుక దందా గంజాయి దందా చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. నీ హయాంలో చేసిన అవినీతి అక్రమాలకు ప్రజలు బుద్ధి చెప్పి సుమారు 60 వేలకు పైగా మెజారిటీతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి విజయం అందించారని సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు.ఉనికి కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై,నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాలనపై అవాకులు చవాకుల పేలితే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అవినీతి రహితంగా ప్రశాంతమైన వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులేని పార్టీపై దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు.ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ రుణమాఫీ పంట పెట్టుబడి సహాయం సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక పథకాల నేరుగా ప్రజలకు అందుతున్నాయని పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థలలో కూడా పూర్తిస్థాయిలో మెజార్టీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగ కొండయ్య,బానోతు బాబు నాయక్,పాకనాటి రాఘవరెడ్డి,ఈదుల కృష్ణయ్య,వేనేపల్లి వెంకటేశ్వరరావు,హనుమంతుల వెంకటయ్య,గుర్రం వెంకటరెడ్డి,కృష్ణా నాయక్, నాగిరెడ్డి, కిరణ్ రెడ్డి,రామకోటయ్య,బాబురావు,రమేష్,వీరయ్య,అంతయ్య,మహేందర్ రెడ్డి,రాఘవరెడ్డి,బోడపూడి సత్యనారాయణ,నకిరికంటి సత్యానందం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు



**చిలుకూరు జులై 6 ప్రభాతవార్త**

మ్తండలంలోని జెర్రీ పోతుల గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజు మంగళవారం పరిశీలించారు.అనంతరం కూలీలతో మాట్లాడుతూ నేడు జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలనిప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి సంవత్సరానికి ..200 రోజులు పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు రామ్ శెట్టి కోటయ్య. షేక్ జానీ పాషా. వీరారెడ్డి. మోలానా. నర్సిరెడ్డి. హుస్సేన్. యాదమ్మ. జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**హుజూర్‌నగర్ రూరల్,జూలై08,ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధికా అరుణ్‌కుమార్ దేశముఖ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశముఖ్ లు పంపిణి చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన కొందరు వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రులల్లో చికిత్స పొందారు.చికిత్స అనంతరం పౌరసరఫరాల,నీటిపారుదల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి దృష్టికి



వెళ్ళగా సి యం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేయించారు.మాతంగి కీర్తన కు రూ 60వేలు,యరగాని అంజయ్య రూ 30వేలు యరగాని పార్వతి రూ 11 వేలు సీయం సహాయనిధి నుంచి అందిన చెక్కులను మంగళవారం వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షల ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు యరగాని భిక్షం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని సైదులు,యరగాని వెంకన్న,సోమగాని మట్టపల్లి,యరగాని మట్టపల్లి, యరగాని నాగరాజు,సోమగాని నాగేశ్వరరావు, కట్టెబోయిన నవీన్,కస్తాల నాగరాజు,బాలెబోయిన వెంకటరత్నం,యరగాని వీరాంజనేయులు, యరగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై క్షేత్ర ప్రదర్శన



**తల్లాడ, జులై 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియాపై మంగళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను, పర్యావరన కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, ఏఈఓ హసీనా, ఇఫ్కో డీలర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్షేత్రపాలకుడు ప్రసన్నాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు

**హుజూర్‌నగర్ రూరల్,జూలై08, ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ శాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం క్షేత్రపాలకుడైన ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృతఅభిషేకం,108 నాగవల్లీ దళాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. పూలమాల, సింధూరంతో అలంకరించి సహస్త్రనామార్చన జరిపారు.స్వామివారికి అత్యంత ప్రీతికరమైన పానకం,వడపప్పు,పండ్లు,నారికేళము,పులిహోర, వడమాల ప్రసాదాలు నివేదించారు.అనంతరం



భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ పూజల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్,ధర్మకర్తలు గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్ కుమార్,వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబోల్లి హనుమంతరావు,మేరిగ కవిత,ఈవో ఎంపీ లక్ష్మణరావు,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,సురభి సైదులు,మాడుగుల లింగయ్య, సందీప్ కుమార్, రాములు, ప్రదీప్ వర్మ, ముడుంబై లక్ష్మీ, అనసూర్యమ్మ, నాగమణి,పుష్ప,అరుణమ్మ, రజిని, ఆవనిజ, నీరజ,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు




**తల్లాడ, జులై 08, ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి, వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అన్నారుగూడెంలో తుమ్మలపల్లి రమేష్, షేక్ పాషా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, మూకర ప్రసాద్, వారాల అజయ్, భూక్యా అంజయ్య, షేక్ జమాల్, బి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**ఖానాపురం, జులై 8, ప్రభాతవార్త**

మండలంలోని అశోక్‌నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపిపి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు సోదరుడు భాస్కర్‌రావు తండ్రి తక్కళ్లపల్లి ఆగారావు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ(సీతక్క) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొత్తగూడె కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిళి, గంగారం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి పుల్సం పుష్పలత శ్రీనివాస్, పొనుగోటి ప్రవీణ్, జాడి వెంకటేష్, కొట్టెం నర్సయ్య, వెంశెట్టి రత్నసాగర్ తదితరులు పాల్గొన్నారు.